ఈనాడు కృష్ణా

మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు



విజయవాడ పుస్తక ప్రదర్శన సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, మేయర్ శ్రీధర్, కలెక్టర్ లక్ష్మీకాంతం తదితరులు

– వివరాలు 16లో

మిరపపైనే ఆశలు

పశ్చిమ కృష్ణాలో మెట్ట రైతుల ఆశలన్నీ మిరప పైనే ఉన్నాయి. జిల్లాలో పత్తి తర్వాత రెండో ప్రధాన వాణిజ్య పంటగా సాగు చేస్తున్నారు. గతేడాది రైతులకు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. ఈ ఏడాది ధరలు ఆశాజనకంగా ఉంటాయని భావిస్తున్నారు. ప్రస్తుతం మిరప దిగుబడులు ఆరంభమయ్యాయి. ఎకరాకు నాలుగైదు క్వింటాళ్ల వరకు దిగుబడి రాగా విక్రయాలు ప్రారంభించారు. మార్కెట్‌లో కొత్త మిరపకాయలు క్వింటాల్ ధర రూ.7,500 నుంచి రూ.8,000 వరకు ఉంది. జనవరి నుంచి కోతలు ఊపందుకుంటాయి

పశ్చిమకృష్ణా (గంపలగూడెం), న్యూస్‌టుడే

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 11 వేల హెక్టార్లలో మిరప పంట సాగయ్యింది. నూజివీడు, తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలోని 20 మండలాల్లో సాగు చేశారు. ప్రస్తుతం చేలన్నీ ఏపుగా ఎదిగి దిగుబడులపై ఆశలు రేకెత్తిస్తున్నాయి. దిగుబడులకు తగ్గట్టు ధర కూడా ఆశించిన రీతిలో ఉంది. గతేడాది జరిగిన నష్టాన్ని భర్తీ చేసుకుంటామని రైతులు వెల్లడిస్తున్నారు. ఈ ఏడాది పంటకు పురుగులు, తెగుళ్ల బెడద కూడా తక్కువగానే ఉందని తెలిపారు. భూముల కౌలు, కూలీల వేతనాలు భారంగా ఉన్నాయని వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలు అన్నదాతకు గిట్టుబాటు కాదని స్పష్టం చేస్తున్నారు. క్వింటాల్‌కు కనిష్ఠంగా రూ.10 వేలు ధర ఉంటేనే నికరాదాయం లభిస్తుంది.



సత్యాలపాడులో కోసిన కాయలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

గతేడాది చేదు అనుభవమే

గతేడాది ఖరీఫ్‌లో మిరప పంట సాగు చేసిన రైతులకు చేదు అనుభవం ఎదురైంది. సాగు విస్తీర్ణం పెరగడం, దిగుబడులు కూడా అధికంగా ఉండటంతో ధరలు ఆశించిన రీతిలో లభించలేదు. ఒక దశలో కాయలు కొనేవారే కరవయ్యారు. ఒక్కసారి దిగుబడైన మిరపకాయలు క్వింటాళ్ల చొప్పున నిల్వ చేయాల్సి వచ్చింది. ధరలు లేక శీతల గిడ్డంగులకు తరలించారు. ఒక దశలో శీతల గిడ్డంగుల్లో కూడా ఖాళీ లేక రవాణా వ్యయం నష్టపోయి ఇళ్లకు తీసుకువచ్చారు. కొందరు గుంటూరు మార్కెట్‌కు (మిగతా 2వ పేజీలో)



దుందిరాలపాడులో మిరప కాయలు కోస్తున్న కూలీలు





సిద్ధం

- రూ. 1300 కోట్ల ప్రయోజనం
- జన్మభూమిలో 32 వేల మందికి పింఛన్లు
- 20 వేల మందికి రేషన్‌కార్డులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే

అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు నేరుగా చేరువ చేయడంతో పాటు స్థానిక సమస్యలను సత్వరం పరిష్కరించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న జన్మభూమి, మాఊరు కార్యక్రమం ద్వారా జిల్లా వాసులకు రమారమి రూ.1,300 కోట్ల మేర ప్రయోజనం చేకూరనుంది. 10 రోజుల పాటు నిర్వహించే జన్మభూమి గ్రామసభల్లో బ్యాంకు లింకేజి రుణాలు, ఉపకరణాలు, తదితరాల రూపంలో 2 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. రేషన్ కార్డులు, సామాజిక పింఛన్ల కోసం ఆశావహులు అధికంగానే ఉన్నా పరిమిత సంఖ్యలో వాటిని పంపిణీ చేయనున్నారు.

నేటి నుంచి.. : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ఈనెల 11వ తేదీ వరకూ నిర్వహించేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. గడచిన నాలుగు జన్మభూమిలకు భిన్నంగా ఐదో విడత కార్యక్రమాలను పారదర్శకంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. గతంలో అర్జీలు తీసుకోవడం వాటి నమోదు తరహాలో కాకుండా ప్రతి అర్జీని వెంటనే డిజిటలైజేషన్ చేసి ప్రభుత్వ వెబ్‌సైట్‌లోకి అప్‌లోడ్ చేస్తారు. గ్రామసభలను ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు పర్యవేక్షించే విధంగా లైవ్ ఏర్పాట్లను గ్రామాల వారీగా పూర్తి చేశారు. గ్రామసభల్లో ప్రజలు సమర్పించే అర్థికేతర అంశాలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ప్రభుత్వ పథకాలను వివరించడం, గత జన్మభూమిలో వచ్చిన అర్జీల్లో ఏవైనా అపరిష్కృతంగా ఉంటే అందుకు గల కారణాలను అధికారులు వివరించాల్సి ఉంటుంది. గ్రామ సభల నిర్వహణ మొత్తం (మిగతా 2వ పేజీలో)

సార్వా సంతృప్తికరం

ఆరుతడి పంటలపై ఆసక్తి

వర్షాభావ పరిస్థితులను అధిగమించారు. పర్యావరణపరంగా అననుకూలతలు తప్పించుకొని జిల్లాలో ఈ ఏడాది సార్వా సాగు రైతు మోములో సంతోషాన్ని నింపింది. వరస సంవత్సరాలుగా ఒడుదొడుకులు ఎదుర్కొంటూ ఆర్థికంగా నష్టపోతున్న అన్నదాతలకు సాగు పట్ల భరోసా కల్పించేలా దిగుబడులు అందాయి. లక్ష్యాన్ని మించి సాగు చేయడం విశేషం. అందుకు తగ్గ విధంగా రమారమి 13.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు చేతికందడం జిల్లాలో వాంఛనీయ పరిణామం.

కలెక్టరేట్, న్యూస్‌టుడే

అన్నపూర్ణగా పేరుగాంచిన జిల్లాలో గడచిన కొన్ని సంవత్సరాలుగా సాగు సంక్లిష్టంగా మారింది. తీవ్ర వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత వంటి అననుకూలతలతో వేలాది ఎకరాలు బీడుగా వదిలేసిన సందర్భాలున్నాయి. వ్యయప్రయాలకోర్చి సాగు చేసినా చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల రూపంలో పండిన పంట చేతికి దక్కించుకోలేని సందర్భాలు అనేకం ఉన్నాయి. వరస నష్టాలు, పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితుల్లో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు సాగుకు వెన్ను చూపకుండా తమపని తాము చేసుకుపోతున్నారు. ఈ ఏడాది సార్వాకు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా పట్టిసీమ జలాల పుణ్యాన సకాలంలో నాట్లు పూర్తి చేసుకోగలిగారు. గత ఏడాది 2.15 లక్షల హెక్టార్లకు మాత్రమే పరిమితం అవ్వగా ఈ ఏడాది సార్వాలో 2.37 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. వ్యవసాయ శాఖ లక్ష్యాన్ని మించి అదనంగా సాగు చేయగలిగారు. ప్రకృతి కూడా అనుకూలించడం, తెగుళ్ల బాధ ఎక్కువగా లేకపోవడంతో పంట బాగా పండింది. గత నెలలో రెండు మూడు విడతలుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు తీవ్రంగా కలవరపర్చినా ఎటువంటి ఇబ్బందులు (మిగతా 2వ పేజీలో)



కాసుల... గలగల..



- సంవత్సరాంతాన ఏరులై పారిన మద్యం
- 31న తెగ తాగిన మందుబాబులు
- కృష్ణా జిల్లాలో రూ.9 కోట్ల అమ్మకాలు

ఈనాడు - అమరావతి

జిల్లాలో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. పల్లె నుంచి పట్టణం వరకు.. నిరుపేద నుంచి ధనికుల వరకు ఎవరి స్థాయిలో వారు ఘనంగా చేసుకున్నారు. విజయవాడ నగరంలో అయితే ఈ హడావుడి మరింత ఎక్కువగా ఉంది. యువత నుంచి పెద్దల వరకు ఒకటే హంగామా. అర్ధరాత్రి వరకు చిందులేశారు. మద్యం ఏరులై పారింది. తినుబండారాల కంటే ఎక్కువ మందు సందడి కనిపించింది. దీంతో మద్యం ఆదాయం గణనీయంగా పెరిగింది. డిసెంబరు 31వ తేదీ రాత్రి ఒక్క రోజే జిల్లా వాసులు మద్యం కోసం రూ.9కోట్లు ఖర్చు చేశారు.

❖ నూతన సంవత్సరం సందర్భంగా కృష్ణా జిల్లాలో పలు చోట్ల వేడుకలు నిర్వహించారు. వీటిని పలు సంస్థల ఆధ్వర్యంలో జరిగాయి. వీటికి పోలీసుల నుంచి అనుమతి ఇచ్చారు. ప్రధానంగా మద్యం వినియోగించే ఉత్సవాలకు ఎక్సైజ్ అధికారుల నుంచి కూడా అనుమతి తెచ్చుకున్నారు. జిల్లాలో 12 చోట్ల మద్యంతో ప్రమేయం ఉన్న వేడుకలు జరిగాయి. విజయవాడ నగరంతో పాటు చుట్టుపక్కల ఏర్పాటయ్యాయి. బహిరంగ ప్రదేశాలు, ఫంక్షన్ హాళ్లలో వీటిని నిర్వహించారు. డిసెంబరు 31న ఒక్క రోజు వేడుకలకే మద్యం అనుమతి వచ్చింది. ఉత్సవాలలో పాల్గొనే వారు ముందుగానే డబ్బు చెల్లించి టిక్కెట్లు కొనుగోలు చేశారు. విందు భోజనంతో పాటు మద్యం ఉన్న చోట్ల ఎక్కువ ధర నిర్ణయించారు. ఉత్సవాలలోనే కాకుండా మిగిలిన చోట్ల కూడా మందు బాబుల సందడి కనిపించింది.

❖ మచిలీపట్నం యూనిట్ పరిధిలో 172 మద్యం దుకాణాలు, విజయవాడ యూనిట్‌లో 164 షాపులు చొప్పున మొత్తం 336 దుకాణాలు ఉన్నాయి. బార్లు అయితే బందరు ఈఎస్ పరిధిలో 134, విజయవాడ సూపరింటెండెంట్ పరిధిలో 24 చొప్పున మొత్తం 158 ఉన్నాయి. ఇవన్నీ 31వ తేదీ రాత్రి నిబంధనలను సడలించి అర్ధరాత్రి వరకు అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. గత ఏడాది కంటే ఈ సారి అమ్మకాలు దాదాపు రెట్టింపయ్యాయి.

* 2016 సంవత్సరం అంతాన మద్యం అమ్మకాలు దాదాపు రూ.5కోట్లు జరిగాయి. ఈసారి ఏకంగా రూ.9కోట్లు అమ్మకాలు సాగాయి. 2017 డిసెంబరులో మచిలీపట్నం యూనిట్‌లో 1.33 లక్షల ఐఎంఎల్ పెట్టెలు, బీరు.. 43 వేల పెట్టెలు అమ్ముడయ్యాయి. వీటి విలువ రూ.57 కోట్లు. విజయవాడ ఎక్సైజ్ యూనిట్ పరిధిలో 2.25 లక్షల ఐఎంఎల్ పెట్టెలు, 1.02 లక్షల బీరు పెట్టెలు అమ్ముడయ్యాయి. వీటి విలువ రూ.102 కోట్లు పైగా ఉంది. మొత్తమ్మీద జిల్లాలో రూ.159 కోట్ల అమ్మకాలు జరిగాయి. ఇందులో 31వ తేదీన.. ఒక్కరోజే జిల్లాలో 36వేల మద్యం పెట్టెలు, 20వేల బీరు కార్టన్ల విక్రయాలు సాగాయి. సుమారు రూ.9కోట్ల మేర మద్యం కోసమే జిల్లా వాసులు వెచ్చించారు. పోలీసులు వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. విజయవాడ నగరంలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 60 మందిని, కృష్ణా ఎస్పీ పరిధిలో 94 మందిని అదుపులోకి తీసుకుని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేశారు.

సిద్ధం

(మొదటిపేజీ తరువాయి) ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుంది. గతంలో మండలం యూనిట్‌గా నిర్వహించేవారు. గ్రామంలో ఒక రోజు గ్రామసభతో జన్మభూమి కార్యక్రమం పూర్తయిపోయేది.. ప్రస్తుతం ప్రతి గ్రామంలో జన్మభూమి కొనసాగిన 10 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామ, కుటుంబ వికాసాలకు సంబంధించి 10 అంశాలపై రోజుకొక్క అంశం చొప్పున చర్చ నిర్వహించాలి.

నాలుగు విడతల్లో 12 లక్షల అర్జీలు

గడచిన నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో జిల్లా వ్యాప్తంగా 12 లక్షల పైచిలుకు అర్జీలు వచ్చాయి. ఇందులో రెవెన్యూ శాఖ అర్జీల శాతమే అధికంగా ఉంది. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాల కోసం ఎక్కువ శాతం మంది దరఖాస్తు చేసుకున్నారు. నాలుగో విడత కార్యక్రమంలోనే 1.83 లక్షల దరఖాస్తులు అందాయి. వీటిలో 50 వేల వరకూ రెవెన్యూ శాఖకు, 46 వేలు పౌరసరఫరాలు, 53 వేలు గృహ నిర్మాణశాఖలకు చెందినవే. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల నిర్వహించిన సమీక్షలో పెండింగ్‌లో ఉన్న జన్మభూమి అర్జీలన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు. గతానికి సంబంధించి అపరిష్కృత అర్జీలు లేవన్నది అధికారిక నివేదిక. ప్రస్తుత జన్మభూమిలో కూడా ఇంటి స్థలాలు, పింఛన్లు, గృహ నిర్మాణం, లింకేజి రుణాలు తదితర అర్జీలే ఎక్కువగా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రేషన్‌కార్డులకు సంబంధించి మూడో విడతలో దాదాపు 99 వేల కార్డులు పంపిణీ చేశారు. నాలుగో విడతలో కూడా దరఖాస్తుదారులు ఎక్కువగానే ఉన్నా గ్రామసభల్లో 37,400 కార్డులు మాత్రమే పంపిణీ చేశారు. నాలుగో విడగా నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు మాత్రమే కేటాయించారు. ప్రస్తుతం కూడా నియోజకవర్గానికి 2 వేల మంది చొప్పున జిల్లాలో 32,000 మందికి పింఛన్లు మంజూరు చేయనున్నారు. రేషన్‌కార్డుల విషయానికొస్తే జిల్లా మొత్తం మీద 20,269 మందికి మాత్రమే పంపిణీకి అనుమతులు వచ్చాయి. ❖ 2 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేలా రూ.1,300 కోట్ల విలువైన రుణాలు, ఉపకరణాలు అందచేస్తారు. వెలుగు, మెప్మా, యుసీడీ విభాగాల ద్వారా 30,101 స్వయం సహాయ గ్రూపులకు రూ.891.26 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలు, 61,838 మందికి రూ.62.69 కోట్ల వడ్డీ లేని రుణాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా 21,712 మందికి రూ.228.54 కోట్ల రాయితీ రుణాలు అందచేస్తారు. ఏపీబీవై ద్వారా 1,27,946 మందికి రూ.15.35 కోట్ల ఉపకార వేతనాలు ఇవ్వనున్నారు. చంద్రన్న బీమా క్లైంల పరంగా 6,738 మందికి రూ.46.69 కోట్లు ఇవ్వడంతో పాటు కొత్తగా నమోదు చేయించుకున్న 3,42,296 మందికి బీమా బాండ్‌లను పంపిణీ చేస్తారు. వీటన్నిటికి తోడుగా చంద్రన్న పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు, ట్రాక్టర్లు, రోటావేటర్లు, స్ప్రేయర్లు, ఏరియేటర్లు, వలలు, ఫైబర్‌బోట్లు, వాహనాలు తదితర ఉపకరణాల నిమిత్తం రూ.10.30 కోట్లు వెచ్చించేలా కార్యాచరణ రూపొందించారు.

అమరేశ్వరుని సేవలో.. పూనం మాలకొండయ్య

అమరావతి, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య సోమవారం అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించి అమరేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆమెను సాదరంగా స్వాగతించారు. అనంతరం తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, స్వామివారి చిత్రపటం అందించారు.



మిరపపైనే ఆశలు

(మొదటిపేజీ తరువాయి) తరలించి విక్రయాలు లేక రోజుల తరబడి అక్కడే మకాం చేశారు. చివరకు క్వింటాల్ రూ.2,000 నుంచి రూ.2,500 కూడా అమ్మాల్సి వచ్చింది. అప్పట్లో ప్రారంభ ధర క్వింటాల్ రూ.12,000 లభించింది. పడిపోయింది. అప్పట్లో శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసిన కాయలకు ఇప్పుడు క్వింటాల్‌కు రూ.8,500 నుంచి 9,000 వరకు లభిస్తోంది.

తగ్గని ఆసక్తి: మిరప సాగుపై ఆసక్తి ఏమాత్రం తగ్గలేదు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది సాగు విస్తీర్ణం తగ్గిపోతుందని అంతా భావించారు. ఏ మాత్రం సాగు విస్తీర్ణం తగ్గించలేదు. ఎకరాకు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి వ్యయం అవుతోంది. కౌలు భూముల అయితే మరో రూ.20 వేల నుంచి రూ.25 వేలు అదనంగా ఖర్చు. మిరప కోతలకు కూలీలకు గిరాకీ పెరిగింది. ఫలితంగా కూలీలకే పెద్ద మొత్తంలో వ్యయం చేయాల్సి వస్తోందని రైతులు తెలిపారు. ❖ జిల్లాలో ఈ ఏడాది సాగు చేసిన విస్తీర్ణం చూస్తే 6 లక్షల క్వింటాళ్ల దిగుబడి లభించే అవకాశాలు ఉన్నాయి. ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి లభిస్తుందన్నారు. ఎకరాకు సగటు దిగుబడి 20 క్వింటాళ్ల వరకు ఉంటుంది. ఇప్పటికే 25 శాతం విస్తీర్ణం దిగుబడి ప్రారంభమైంది. ఎకరాకు ఇప్పటికే ఐదారు క్వింటాళ్ల వరకు దిగుబడి లభించింది. మిరప సాగు ప్రారంభం నుంచి నీటి తడులు సకాలంలో అందడం, అవసరమైన సమయంలో సాగర్ జలాలు కూడా విడుదల చేయడంతో నీటి కష్టాలు ప్రస్తుతం అధిగమించారు. జనవరి, ఫిబ్రవరి, మార్చిలో మరో ఐదారు నీటి తడులు అందిస్తే గట్టెక్కినట్లే.



ఎకరాకు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి

గతేడాది చేదు అనుభవమే మిగిలింది. పంట బాగా పండినా ధర లేకపోవడంతో ఆదాయం లేదు. ఈ ఏడాది మిరప చేలు బాగున్నాయి. సకాలంలో సాగర్ జలాలు రావడంలో నీటి తడులు అందించాం. మిరప సాగుకు ఎకరాకు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి అవుతోంది. ఈ ఏడాది 3.5 ఎకరాల్లో మిరప సాగు చేశాం. క్వింటాల్ మిరపకు రూ.10 వేలు ధర ఉంటేనే గిట్టుబాటు అవుతుంది. పంట పూర్వయ్యే వరకు ధర తగ్గకుండా ఉండాలి. ఎకరాకు 25 క్వింటాళ్ల వరకు దిగుబడి తగ్గదని భావిస్తున్నాం.

– ఎస్‌కె.హుస్సేన్‌బీ, మహిళా రైతు కొణిజెర్ల

క్వింటాల్ ధర రూ.10,000 పైగా ఉంటేనే గిట్టుబాటు

రెండున్నర ఎకరాల్లో మిరప సాగు చేశాను. ఇప్పటికే ఎకరాకు రూ.70 వేలు వరకు పెట్టుబడి అయింది. ప్రస్తుతం చేలు ఏపుగా ఎదిగి ఎకరాకు 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేలా ఉంది. ఐదారు క్వింటాళ్ల కాయలు కోశాం. వ్యాపారులు ఇప్పటి ధర రూ.7,500 నుంచి రూ.8,000 అంటున్నారు. క్వింటాల్ ధర రూ.10,000కు పైగా ఉంటనే గిట్టుబాటు అవుతుంది. గతేడాది ధరలు దారుణంగా పడిపోయాయి. ఒక దశలో కాయలు కొనే వారే కరవయ్యారు. అటువంటి పరిస్థితిలు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. **– కె.నాగరాజు, రైతు, ఊటుకూరు**



సార్వా సంతృప్తికరం

(మొదటిపేజీ తరువాయి)

లేకుండానే ఒడ్డున పడ్డారు. దాదాపు 98 శాతం మేర నూర్పిళ్లు పూర్తయ్యాయి. మిగిలిన రెండు శాతం కాలువ శివారు ప్రాంతాలైన అవనిగడ్డ, మచిలీపట్నం నియోకవర్గ పరిధిలోని గ్రామాల్లో పూర్తి కావాల్సి ఉంది. ఎకరాకు సగటున 33 బస్తాల దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసినా అత్యధిశాతం మంది 40 బస్తాలకు చేరువగా దిగుబడులు సాధించారు.

2.69 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు

పండిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాలో 330 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, వెలుగు, డీసీఎంఎస్‌ల పర్యవేక్షణలో ఈ కేంద్రాల ద్వారా ఇప్పటికి రూ.427.82 కోట్ల విలువైన 2,69,826 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నారు. రైతులకు ఇప్పటికే రూ.405.53 కోట్లు చెల్లించారు. ఇంకా రూ.22.29 కోట్లు చెల్లించాల్సి ఉంది. మిగిలిన ధాన్యం విషయంలో స్థానిక అవసరాలకు పోనూ మిగిలిన దాన్ని మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధరకన్నా రూ.60 నుంచి రూ.90 వరకూ అదనంగా చెల్లిస్తున్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కన్నా మిల్లర్లకే అమ్మేందుకు ఎక్కువ ఆసక్తి చూపారు. ఎటువంటి ఆందోళనలకు తావులేకుండా సకాలంలో సాగు పూర్తి చేసి పండిన ధాన్యం చేతికందడంతో సాగుపై మమకారం పెరిగింది.

ఆరుతడికి ఏం చేస్తారో?

ఈ ఏడాది సార్వా సంతోషాన్ని కలుగచేసినా దాళ్వా విషయంలో కొంత ఆందోళనకు లోనయ్యారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం దాళ్వాకు నీరిచ్చే పరిస్థితి లేకపోవడంతో ఆరుతడి పంటలపై దృష్టి సారించాల్సి వచ్చింది. ఎక్కువ శాతం మంది రైతులు మినుము సాగుపై దృష్టి పెట్టారు. 1.60 లక్షల హెక్టార్లలో మినుముకు సంబంధించి వ్యవసాయశాఖ అంచానాలను మించి సాగు చేపట్టారు. దాదాపు 30 వేల హెక్టార్లలో మొక్కజొన్న, పెసర సాగువుతోంది. గతంలో మినుములు క్వింటాల్ రూ.14,500 వరకూ ధర పలికిన నేపథ్యంలో రైతులు పెట్టుకున్న ఆశలు అడియాసలే అవుతున్నాయి. ప్రస్తుతం ధర రూ.4,500లకు చేరువ అవ్వడమే కష్టంగా ఉంది. ధరను దృష్టిలో ఉంచుకొని పలువురు గత ఏడాది పండిన వాటిని కూడా నిల్వచేసి ఉంచారు. మినుములకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.5,400 మద్దతు ధరగా ప్రకటించినప్పటికి కొనుగోలు కేంద్రాలు కొనసాగించడం లేదు. రైతులు దళారులపైనే ఆధారపడాల్సి వస్తోంది. ప్రస్తుతం సాగవుతున్న ఆరుతడి పంటల పరిస్థితి ఆశాజనకంగానే ఉంది. ఎటువంటి చీడపీడలు లేకుండా అవసరం మేరకు తడులు అందించగలిగితే దిగుబడులు బాగానే వచ్చే అవకాశాలున్నాయి. మద్దతు ధర విషయంలో ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకొని కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తే వ్యసాయాన్ని లాభసాటి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్టే.



కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు



సర్వభూపాల వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు



శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చూసిన కనులదే భాగ్యము

వైభవంగా శ్రీవారి నిత్యోత్సవాలు ప్రారంభం

కనుల పండువగా కల్యాణ ఘట్టం



శారదా నృత్య కళాపీఠం ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శన



హారతి ఇస్తున్న అర్చకులు

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: శ్రీనివాసా గోవిందా.. శ్రీ వెంకటేశా గోవిందా.. అంటూ భక్తుల గోవింద నామస్మరణతో విజయవాడలోని పటమట ప్రాంతం మార్మోగింది. రైతుబజార్ ఎదురుగా ఉన్న శ్రీ సీతారామస్వామి వార్ల దేవస్థానం స్థలంలో శ్రీలక్ష్మీ శ్రీనివాస వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తిరుమల తరహాలో తీర్చిదిద్దిన వెంకటేశ్వర స్వామి నమూనా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. హారతి, మొదటి గంట నివేదన, తోమాల సేవ, కొలువు, సహస్రనామార్చన అనంతరం వారాంతపు సేవను నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు వస్త్ర, పుష్పాలంకృతుడై ఊంజల సేవను అందుకున్నారు. అర్చకులు, దంపతులు విష్ణు సహస్ర నామాలతో అర్చించగా, మహిళా బృందాలు అన్నమయ్య సంకీర్తనలతో కళార్చన చేశారు. సహస్రదీపాలతో స్వామివారిని అలంకరించి పూజించారు. రాత్రి భూపాల నాయకుని అవతారంలో అలంకరించి, సర్వభూపాల వాహనంపై తిరుమాడ వీధి ఉత్సవం నిర్వహించారు. ఉదయం యాగశాలలో సర్వరక్షా ఆయుర్హోమాన్ని జరిపారు.

తరలివచ్చిన భక్తజనం

శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారి కల్యాణం కనుల పండువగా జరిగింది. విష్వక్సేనారాధనతో ప్రారంభమై పుణ్యాహ వచనం, సభ్యాంకురార్పణ, రక్షాబంధనం, హోమం, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాల కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యలు నడుమ వైభవోపేతంగా సాగాయి. తొలి రోజు కల్యాణంలో 500 మంది దంపతులు పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, కల్యాణంలో పాల్గొన్న వీరందరికీ ఉచితంగా లడ్డూ, వస్త్రాలు అందజేశారు. అనంతరం అన్నసంతర్పణ చేశారు. మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి, దూపుగుంట్ల శ్రీనివాసరావు, గరిమెళ్ల నాని, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి 'అప్పాజోస్యుల'

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ వృత్తి పరంగా శాస్త్రరంగంలో సుప్రసిద్ధులుగా ఉండి, ప్రవృత్తి పరంగా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేయడం ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని నిరూపిస్తుందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సంస్కృతి గుంటూరు సంస్థ ఆధ్వర్యంలో అప్పాజోస్యుల సత్యనారాయణకు బిరుదు ప్రదాన సత్కారాలు సోమవారం రాత్రి జరిగాయి. సత్కార సభలో బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 25 సంవత్సరాలుగా అజో విభో కందాలం ఫౌండేషన్ స్థాపించి తెలుగు భాషలో సంస్కృతి, సంప్రదాయాల్లో పేరుగడించిన వారిని సత్కరించడం, నాటక రంగాన్ని ప్రోత్సహించడంలో అప్పాజోస్యుల సత్యనారాయణ తనదైన ఓ ప్రత్యేకతను సాధించారన్నారు. అజోవిభో కందాలం సంస్థ ఇచ్చే అవార్డు తెలుగు కవులు, రచయితలకు జ్ఞానపీఠ అవార్డుతో సమానమన్న భావన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఉందన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాల నుంచి వందలాది పద్యాలను తడుముకోకుండా అపజెప్పగల శక్తి ఆయనలోని ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సారస్వత భాస్కర బిరుదునిచ్చి సత్కరించారు. వెండి కిరీటం, శాలువాలు, జ్ఞాపికలతో పలు సంస్థల నిర్వాహకులు సత్కరించారు. సత్కార సభకు గుంటూరు కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ అధ్యక్షత వహించారు. సభలో సుప్రసిద్ధ చలన చిత్ర గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ అప్పాజోస్యుల సత్యనారాయణ పద్య రచనలో కూడా అందె వేసిన చేయి అని, ఆయన రాసిన పద్యాలు నిరూపిస్తున్నాయన్నారు. డాక్టర్ కాత్యాయనీ విద్మహే, కథా రచయిత మృత్యుంజయరావు, సంస్కృతి సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.బాలచందర్, తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి సాహితీవేత్త దాసరి చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ముందుగా లేఖ్య భరణి కథక్ నృత్య ప్రదర్శన జరిగింది. కార్యక్రమం అనంతరం దాడి నాటిక ప్రదర్శన జరిగింది. ఇదేవేదికపై అప్పాజోస్యుల సత్యనారాయణ విశేషాలతో కూడిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.



సన్మానం అందుకుంటున్న అప్పాజోస్యుల సత్యనారాయణ

అభివృద్ధిలో భాగస్వాములమవుదాం

నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా ఉన్నతాధికారులు



క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ఉన్నతాధికారులకు ఉద్యోగులు, ఇతర వర్గాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు, జేసీ విజయకృష్ణన్, ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఏఎస్పీ ఎస్.సాయికృష్ణ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని జిల్లా అభివృద్ధితో పాటు ప్రజలు, ఉద్యోగుల సంక్షేమాన్ని ఆకాంక్షించారు. నూతన సంవత్సర రాకను పురస్కరించుకుని పోలీస్‌శాఖ పరంగా ఏఎస్పీ సోమంచి సాయికృష్ణ, ఇతర పోలీస్ అధికారులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్ కేసుల పరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన పోలీస్‌శాఖ సిబ్బందిని ప్రశంసించారు. సిబ్బంది విధుల నిర్వహణలో భద్రతాభావంతో మెలుగుతూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్‌కు జిల్లా రెవెన్యూ అధికారి బీఆర్ అంబేడ్కర్, ఇతర అధికారులు, ఆయా విభాగాల సూపరింటెండెంట్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జేసీ కలెక్టరేట్‌లోని విభాగాలను సందర్శించి సిబ్బందిని పేరుపేరునా పలుకరిస్తూ పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ కావడంలో అధికారులు, సిబ్బంది పాత్ర ప్రధానమైందన్నారు. అంకిత భావంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తేవడంతో పాటు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రీవెన్స్ విభాగం వద్ద ఉన్న అర్జీదారులను పలకరించి వారి సమస్యలు తెలుసుకున్న ఆమె వాటి పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాకు చెందిన డీఎస్పీలు, పలువురు సీఐలు జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్, ప్రజల మధ్య సహకారం చక్కగా ఉందని అది మరింత వృద్ధి చెంది ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో శిక్షణ ముగించుకున్న 280 సిబ్బంది సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. పలువురు సబ్‌డివిజన్ అధికారులు, సీఐలు, ఎస్సైలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ సోమంచి సాయికృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ శాఖా పరంగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని చెప్పారు. సిబ్బందితో పాటు వారి కుటుంబసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు దంపతులు

మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్- ప్రాజెక్ట్, **రేవతి-** మల్లీరావా **శ్రీవినాయక్-** 2 కంట్రీస్ **మినీరేవతి-** జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్ **సిరి కృష్ణ-** ఒక్కక్షణం **సిరివెంకట్-** ఎమ్‌సిఏ **వెంకటేశ్వర-** జ్యామాంజి **రాంశాంతి-** సీత రామునికోసం **రామరాజు-** హలో **బృందావన్-** తొలి పరిచయం

ధర వరలు

రైతుబజారు కూరగాయల ధరలు(నిన్నటి ధరలు): వంగ 20, బెండ 24, దొండ 14, టమాట 10, సొర 10, 08, దోస 20, బంగాళదుంప 13, పచ్చి మిర్చి 20, బీర 26, బీట్‌రూట్ 24, బీన్స్ 34, అలసందలు 25, చిలకడదుంప 22, క్యాబేజీ 13, అరటికాయ 5, 6, మునగ 10, 08, చామ 33, కాకర 21, కంద 26, కీరదోస 16, క్యాప్సికం 44, ఉల్లిపాయలు 38, క్యారెట్ 42, కొత్తిమీర 07, 03, గోరుచిక్కుడు 22 మంగళ వారం ఉదయం 7గంటలవరకు మాత్రమే ఈ ధరలు వర్తి స్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్ ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.

నవ వత్సరం.. ఆనందశోభితం


మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు ఉన్నతాధికారులు


ఎంపీ కొనకళ్ల సోదరులను గజమాలతో సత్కరిస్తున్న నేతలు


వైకాపా కార్యాలయంలో కేకు కోస్తున్న పేర్ని దంపతులు

పోర్టురోడ్డు, భాస్కరపురం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో కేకులు కోసి అందరికీ పంచడంతో పాటు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. యువత ఆటపాటలతో సరదాగా గడిపారు. తెదేపా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ఆర్సీఎం చర్చిలో ప్రత్యేకప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ఇంటి వద్ద కూడా వేడుకలు నిర్వహించి ఆయనను గజమాలతో సత్కరించారు. ఈడేపల్లిలో, మూడు స్తంభాల సెంటరు, చలరాస్తా సెంటరులో బీఎస్పీ ఆధ్వర్యంలో, గీతామందిరంలో కొల్లు యూత్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వంపుగడల చౌదరి, అచ్చిన్నాయుడు, అంజిబాబు, శ్రీను, కొల్లు రంగ, నల్లబ్రోలు కుమారి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నం డీఎస్పీ మెహబూబ్‌పాషా ఆధ్వర్యంలో పోలీసులు మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సీఐలు వాసవి, రవికుమార్, ఆయా స్టేషన్ల ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో బందరు మాజీ శాసనసభ్యుడు పేర్ని వెంకట్రామయ్య(నాని) దంపతులు కేకు కోసి కార్యకర్తలకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. యూటీఎఫ్ నాయకులు తమ దైనందినిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మచిలీపట్నం వైసీపీ కౌన్సిలర్లు పేర్ని దంపతులను సత్కరించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ సిలార్‌దాదా, ప్రతిపక్ష నాయకుడు అచ్చాబా, మోకా భాస్కరరావు, ఉపప్రతిపక్ష నాయకుడు శీలం బాబ్జీ పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఎంపీ కార్యాలయంలో కొనకళ్ల నారాయణరావు, కొనకళ్ల బుల్లయ్య సోదరులను తెదేపా నేతలు పలువురు గజమాలతో సత్కరించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ పాల్గొని కేకు కోశారు. లింగం ఫిలిప్, కరపాటి సత్యనారాయణ, మోదుగుమూడి రామారావు తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి హసీం బేగ్ ఛైర్మన్‌ను సత్కరించారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ పాల్గొని కేకు కోశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి రామకృష్ణ, జిల్లా నాయకుడు ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆర్‌పేట పోలీస్‌స్టేషన్ వారు, అగ్నిమాపక సిబ్బంది నూతన సంవత్సరం సందర్భంగా బాబాప్రసాద్‌ను కలిశారు. సీఐ వాసవి, ఎస్సై హబీబ్ బాషా, వెంకటేశ్వరరావు, ఫైర్ ఆఫీసర్ సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. ఎంపీ కార్యాలయంలో ఎంపీ కొనకళ్ల నారాయణరావు, కొనకళ్ల బుల్లయ్యలను బాబాప్రసాద్ సత్కరించారు. కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సుంకరి రామకృష్ణారావును ఏపీఎస్ఎఫ్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


కృష్ణా విశ్వవిద్యాలయం వీసీ సుంకరి కృష్ణారావుకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏపీఎస్ఎఫ్ నాయకులు

కిటకిటలాడిన దేవాలయాలు, చర్చిలు

గొడుగుపేట,న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన మచిలీపట్నం నూతన సంవత్సరశోభ సంతరించుకుంది. పట్టణంలోని ఆయా ప్రాంతాలు అన్నీ సోమవారం సందడిగా కనిపించాయి. మహిళలు వారి వారి ఇళ్లముందు తీర్చిదిద్దిన ప్రత్యేక రంగవల్లులు ఆకట్టుకొన్నాయి. ఉదయం నుంచి ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ కనిపించారు. యువకులు ఆదివారం అర్ధరాత్రి పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తూ హ్యాపీ న్యూయర్ అంటూ సందడి చేశారు. పోలీసులు బందో బస్తు నిర్వహించారు. గతేడాది కంటే ఈసారి కొత్తసంవత్సరం హడావుడి కనిపించింది. పట్టణంలోని పలు దేవాలయాల్లో పూజలు చేసేందుకు భక్తులు బారులు తీరారు. జిల్లా కోర్టుసెంటరు సాయిబాబా ఆలయంతోపాటు పలు దేవాలయాల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఆర్సీఎం చర్చితో పాటు తెలుగుచర్చి, సెంట్రల్ బాప్టిస్ట్ చర్చి, బెరాకా, చర్చిఆఫ్‌గాడ్, సెయింట్ పీటర్స్ చర్చి తదితర చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్దలు విశ్వాసులు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. మల్కాపట్నం చర్చిలో సంఘ కాపరి తంటిపూడి ప్రభాకరరావు బైబిల్ వాక్యోపదేశం చేశారు. పలువురు యువతులు క్రీస్తుగీతాలు ఆలపించారు.


ఆకట్టుకున్న రంగవల్లి


సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మల్కాపట్నం చర్చిలో ప్రార్థనలు

అవీ..ఇవీ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: ✤ ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామంలో ఆత్మగౌరవదీక్షలో భాగంగా సర్పంచి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.

✤ చిన్నాపురం గ్రామంలో హర్ష కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. మరుగుదొడ్ల వాడకం వల్ల ఉపయోగాలను తెలియజేశారు

గొడుగుపేట,న్యూస్‌టుడే: పట్టణంలోని వాసవివృద్ధాశ్రమంలో 4వవార్డు కౌన్సిలర్ చలమలశెట్టి లక్ష్మీమాధురి కుమారుడు నాగగోపాలకృష్ణ స్నేహితులు వృద్ధులు అందరికీ దుప్పట్లు అందించగా వాటిని కౌన్సిలర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవరచుకోవాలని చెప్పారు.

భాస్కరపురం: ✤ నూతన సంవత్సరం సందర్భంగా అమ్మానాన్న సేవా సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్కారుతోటలోని సాయిబాబాగుడిలో విద్యార్థులకు దుస్తులు ,పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రహీం, జహన్నారా బేగం, సలీమ, నజీమా, షాజహాన్, ఆదమ్, భారతి, శ్రీనివాసరావు, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

కాలనీ కబుర్లు

భాస్కరపురం, న్యూస్‌టుడే: ✦ పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో అంతర్గత రహదారులపై ఉన్న విద్యుత్ తీగల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. చల్లరస్తా సెంటరు, సుకర్లాబాదా, ఈడేపల్లి తదితర ప్రాంతాలలో ఈ సమస్య అధికంగా ఉంది.

✦ స్థానిక మూడు స్తంభాల సెంటరు, మంగినపూడి ప్రాంతాలలో రహదారి నిర్మాణం జరుగుతోంది. ఈ రహదారిపై వాహనాలు వెళుతున్న సమయంలో దుమ్ము ధూళి ఎగిరి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ రహదారులపై నీరు చల్లించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

✦ కలెక్టర్ కార్యాలయం సమీపంలోని పలు ప్రాంతాలలో అంతర్గత రహదారులపై వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని మహిళలు, వృద్ధులు కోరుతున్నారు. సాయంత్రం సమయంలో ద్విచక్రవాహనాలు వేగంగా తిరుగుతున్నాయని మలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలుపుతున్నారు.

✦ పరాసుపేట, రామానాయుడుపేట, బచ్చుపేట తదితర ప్రాంతాలలోని కళాశాలల వద్ద సాయంత్రం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నియోజకవర్గంలో నేడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: ❖ మండల పరిధిలోని పెదపట్నం, కానూరు తదితర గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలను ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారు.

❖ ఆత్మగౌరవదీక్షల్లో భాగంగా పలు గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహిస్తారు.

❖ మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటారు.

❖ మంగళవారం ఉదయం నుంచి పట్టణం, మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహిస్తారు.

రెడ్డిపాలెంలో గ్యార్మీ షరీఫ్ వేడుకలు

గోకవరం (గొడుగుపేట), న్యూస్‌టుడే: పంచాయతీ పరిధిలోని రెడ్డిపాలెం బాబా దర్బార్‌లో సోమవారం గ్యార్మీ షరీఫ్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మహబూబ్ సుభాని జెండాను పూలతో అలంకరణచేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బాబా సయ్యద్‌పీర్ షావలి ప్రవక్తసందేశాన్ని అందించారు. మాజీ సర్పంచి శ్రీరాములురెడ్డి, సయ్యద్‌బాజి, శ్రీను, షేరాలి, డా.నాగేశ్వరరావు, రాజ్‌కమల్, అంజిరెడ్డి, నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

మంగినపూడి(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మంగినపూడి బీచ్ వద్ద ఉన్న స్నేహాలయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు గోకవరం, పాతరెడ్డిపాలెం తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దుప్పట్లు, పండ్లు తదితరాలను అందజేశారు. కార్యక్రమంలో గుండుబోయిన శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, సర్వేశ్వరరావు, యుగంధర్‌రెడ్డి, అద్దంకి రెడ్డి, తాళ్లపాలెం ఎంపీటీసీ సభ్యుడు నాగమల్లేశ్వరరావు, స్నేహాలయ ఫాదర్ జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

సంఘ అభివృద్ధికి కృషి

పోర్టురోడ్డు: ఉదయపు నడక మిత్రమండలి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని వైవీఆర్ పాండురంగారావు అన్నారు. సంఘ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పాండు రంగారావును సోమవారం భాజపా నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పాండురంగారావు సేవలను భాజపా నాయకులు కొనియాడారు. కూనపరెడ్డి శ్రీనివాసరావు, పంతం గజేంద్రరావు, అమృద్దీన్, తమ్ము రమేష్, వెంకటరమణ అభినందించిన వారిలో ఉన్నారు.

మచిలీపట్నం

జన్మభూమి సభలను విజయవంతం చేద్దాం

మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్



పాల్గొన్న జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్

గొడుగుపేట,న్యూస్‌టుడే: జన్మభూమి సభలను విజయవంతం చేద్దామంటూ మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాదు జన్మభూమి కమిటీసభ్యులు, అధికారులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్‌పార్కులో సోమవారం ఆయన సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో పదిరోజులపాటు సభలు జరుగుతాయని చెప్పారు. ప్రజలనుంచి వచ్చే అర్జీలను స్వీకరించడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించాలనీ, ప్రతిఒక్కరూ బాధ్యతతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యమన్నారు. వార్డుల్లో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులతోపాటు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ఆయా విభాగాల అధికారులు అందరూ పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. సభల్లో వార్డుల్లో చేపట్టిన వివరాలు తెలతియజేయాలని,. శిబిరాలు కూడా నిర్వహించాలన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు సమన్వయంతో కృషిచేయాలన్నారు. ఆయావార్డుల్లో నిర్వహించే సభలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రిక, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వార్డులవారీగా: ఈనెల 2నుంచి 10వ తేదీ వరకు పట్టణంలో జన్మభూమి సభలు నిర్వహించనున్నారు. రెండవ తేదీ 1 నుంచి 4వార్డులు, 3న 5-8, 4న 9-13, 5న 14-18, 6న 19-23, 7న 24-28, 8న 29-33, 9న 34-38, 10వ తేదీన 39-42వ వార్డుల్లో జరుగుతాయని బాబాప్రసాద్ వివరించారు.

దాడి ఘటనపై కేసు నమోదు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: అనుచితంగా ఎందుకు ప్రవర్తిస్తున్నావని ప్రశ్నించినందుకు దాడి చేసి గాయపర్చాడంటూ ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై ఇనగుదురుపేట స్టేషన్‌లో కేసు నమోదైంది.. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శారదానగర్‌కు చెందిన అశోక్ సోమవారం మధ్యాహ్నం కుటుంబసభ్యులతో కలిసి చర్చికి వెళ్లారు. అక్కడ ప్రసాదం పెట్టే సందర్భంలో అశోక్‌కు బంధువు అయిన సంగీత్ ప్రసాదం పంచుతున్న పాస్టర్ పట్ల అనుచితవాఖ్యలు చేశాడు. అలా ఎందుకు చేశావని ప్రశ్నించినందుకు కోపంతో సంగీత్ కర్రతో దాడి చేయడంతో తలకు గాయమవడంతో చికిత్సనిమిత్తం అశోక్ ప్రభుత్వాసుపత్రిలో చేరాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మజ్దూర్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా శేషసాయి



శేషసాయికి నియామకపత్రాన్ని అందజేస్తున్న భాజపా నాయకులు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: భారతీయ జనతాపార్టీ మజ్దూర్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వడ్లమూడి శేషసాయి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కూనపరెడ్డి శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ పంతం గజేంద్రరావు తదితరులు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని పట్టణంలో బలోపేతం చేసే లక్ష్యంతో పనిచేస్తానన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయపరచుకుని బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టపరచేందుకు శ్రమిస్తామన్నారు. శేషసాయికి పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

అయ్యప్పకు చందన అలంకరణ



ప్రత్యేకపూజలు చేస్తున్న భక్తులు



చందన అలంకరణలో అయ్యప్పస్వామి

గొడుగుపేట,న్యూస్‌టుడే: అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి చందన అలంకరణచేసి అభిషేకాలు నిర్వహించారు. గుడివాడకు చెందిన భక్తబృంద సభ్యులు అయ్యప్ప నామసంకీర్తన చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిపించగా వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ధర్మశాస్త భక్తబృంద కార్యదర్శి దేసు సత్య వెంకట రాంబాబు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

★ పట్టణంలోని గాంధీబొమ్మ శివాలయంలో సోమవారం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయా ప్రాంతాలకు చెందిన సువాసినులు పాల్గొని సామూహిక కుంకుపూజలు జరిపించారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని అర్ధరాత్రి గణపతిపూజ, మహన్యాసపారాయణం, ఏకాదశ రుద్రాభిషేకాలు తదితర కార్యక్రమాలు జరుగుతాయని భక్తబృంద సభ్యులు కొల్లిపర బాలాజీ తెలిపారు.

బీటీఏ దైనందినిని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



దైనందినిని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: బహుజన టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర దైనందినిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన క్యాంపు ఆఫీసులో ఆవిష్కరించి సంఘ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు సంబంధించిన జీవోలను సైతం పొందుపరచి దైనందినిని ఎంతో అందంగా తీర్చిద్దారన్నారు. ఉపాధ్యాయులంతా పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చేబ్రోలు శరత్‌చంద్ర, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ఏపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు, బీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబుతురాబ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రత్యేక పూజలు



బాలాజీవిద్యాలయంలో సరస్వతీ పూజ



పూజలో పాల్గొన్న విద్యార్థులు

గొడుగుపేట: పట్టణంలోని ఆయా పాఠశాలల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం విశేషపూజలు, హోమాలు జరిపించారు. స్థానిక బాలాజీ విద్యాలయంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ సరస్వతి పూజలు చేశారు. ఈసందర్భంగా దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేయగా విద్యార్థులు సరస్వతి నామావళిని భక్తితో పఠించారు. పి. ఆంజనేయకుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ కొమరగిరి చంద్రశేఖర్, హిమబిందులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు సరస్వతి చిత్రంతో కూడిన క్యాలెండర్ కార్డులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ★ జవ్వారుపేట రామకృష్ణ పబ్లిక్‌స్కూల్లో లక్ష్మీగణపతిహోమంతో పాటు సరస్వతిదేవి పూజను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అందరూ ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్న లక్ష్యంతో పూజలు చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణారావు తెలిపారు.

వైద్యులు సేవాభావంతో మెలగాలి



కార్తీక్‌ను సత్కరిస్తున్న ఐఎంఏ సభ్యులు

గొడుగుపేట, న్యూస్‌టుడే: వైద్యులు సేవాభావంతో ఉంటూ వైద్యంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అమెరికాలో ఉత్తమ వైద్యునిగా పురస్కారం అందుకున్న భారత సంతతి వైద్యులు పాపిశెట్టి సాయికార్తీక్ అన్నారు. పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆరోగ్యానికి అక్కడ పెద్ద పీట వేస్తారని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పట్టణ ఐఎంఏ అధ్యక్షుడు డా.బి శ్రీనివాసాచార్య మాట్లాడుతూ కార్తీక్ క్యాన్సర్‌పై ప్రయోగాలు చేసి దాని వ్యాప్తి, నివారణ పద్ధతుల గురించి వివరించి అమెరికాలో స్టేట్ అవార్డు అందుకున్నారని అన్నారు. డా. బి. ధన్వంతరి ఆచార్య, కోకా శివప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, ఫణికుమార్, గోవిందరావు ,కృష్ణారావు, దత్తాత్రేయ తదితరులు ప్రసంగించారు. శ్రీవైష్ణవి, శ్రీకార్తికలు భరతనాట్యంతో సభికులను ఆకట్టుకున్నారు. అనిరుద్ వీణవాయిద్యంతోపాటు గాత్రకచేరితో అలరించాడు. వైద్యులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిద్దాం

బోగిరెడ్డిపల్లి(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: గ్రామంలో ప్రతి ఒక్కరూ బహిరంగ మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్డిని ఉపయోగించి స్వచ్ఛ లక్ష్యం సాధించాలని బోగిరెడ్డిపల్లి సర్పంచి తమ్మన వెంకటప్రభావతి అన్నారు. మండల పరిధిలోని బోగిరెడ్డిపల్లి గ్రామంలో ఆత్మగౌరవదీక్షలో భాగంగా స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వెంకట ప్రభావతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు కలలుగన్న స్వచ్ఛభారత్ కల సాకారం కావాలంటే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు తమ్మన మురళి, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రకటన

నా క్లయింట్లు మచిలీపట్నం కాపురస్థులు అనుముకొండ హరనాధబాబు గారి కుమార్డు నరసింహారావు మరియు ఇతరుల సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా- నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని మచిలీపట్నం బలరామునిపేట కాపురస్థులు పెంకి లేటు సంగయ్య గారి కుమార్డు రాము గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొనియున్నారు. కావున సదరు షెడ్యూలు ఆస్తిపై ఇతరులకు ఎవరికైనా ఏ విధమైన వారసత్వపు హక్కులు, క్లయిములు, తనఖాలు, ష్యూరిటీలు ఇతరత్రా ఏ విధమైన అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 5 రోజులలోపు లిఖితపూర్వ ఆధారములతో తెలుపగలరు. అట్లు రానియెడల సదరు ఆస్తి నిష్పేచిత ఆస్తిగా భావించి నా క్లయింట్లు రిజిస్ట్రేషన్ చేయించుకొనగలరు. దర్మిలా వచ్చు ఆక్షేపణలు చెల్లనేరవు నా క్లయింట్లను బైండు చేయజాలవు.

షెడ్యూలు: దస్తావేజు నెం. 763/1982రు దాఖలా కృష్ణాజిల్లా మచిలీపట్నం టౌన్ మాచవరంలోని డోర్ నెం. 15/328-14-1 రీసర్వే నెం. 242/3లో య. 0-45 సెంట్లు భూమికి హద్దులు:- **తూర్పు:** దాసరి రామారావు గారి భూమి హద్దు, **దక్షిణం, ఉత్తరం:** దాసరి రామారావు గారి భూమి హద్దు, **పడమర:** పెంకి నారయ్య గార్కి విక్రయించిన భూమి హద్దు.

కంచర్లపల్లి దేవేంద్రప్రసాద్
అడ్వకేట్, మచిలీపట్నం
సెల్: 98497 97226
ది. 1-1-2018

తొలి భాషోద్యమ కార్యకర్త త్యాగరాజస్వామి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తన కీర్తనల్లో అచ్చమైన తెలుగుదనాన్ని నింపి, తెలుగు భాషకు చిరంజీవత్వాన్ని సాధించిన త్యాగరాజ స్వామి తొలి భాషోద్యమ కార్యకర్త అని, ఉద్యమాలు, నినాదాలు చేయకుండా, ఆచరణాత్మకంగా తెలుగును తరతరాలపాటు సంరక్షించే కార్యాన్ని ఒంటిచేతి మీద నిర్వహించిన తెలుగు తల్లి ముద్దుబిడ్డ త్యాగరాజు అని విఖ్యాత సంస్కృత విద్వాంసుడు డాక్టర్ ధూళిపాళ రామకృష్ణ అన్నారు. సంగీత సన్మండలి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో వారం రోజుల పాటు నిర్వహించనున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో రామకృష్ణ ప్రధానోపన్యాసం చేస్తూ భాషాభిమానం అధికంగా ఉన్న తమిళనాడులో తెలుగువాడుగా ఉంటూ, వారితో పాటు కన్నడిగులు, మహారాష్ట్రీయుల ఆదరణ కూడా పొందిన ఒకే ఒక వ్యక్తిగా త్యాగరాజస్వామిని కొనియాడారు. తన కీర్తనల నిండా అపారమైన భక్తిరసాన్ని నింపి, తెలుగుజాతి నడవడికను తీర్చిదిద్దారన్నారు. రామాయణ, భాగవత, ఉపనిషత్తుల భావాలను తేట తెలుగుపదాల్లో తన కీర్తనల్లో పొందుపరచారని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాంతాల్లో త్యాగరాజ స్వామి విగ్రహం పెట్టాలని, త్యాగరాజ నగర్‌గా ప్రధాన ప్రాంతాలకు పేర్లు పెట్టాలని ఆయన సూచించారు. సన్మండలి కార్యదర్శి మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా సన్మండలి ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విఖ్యాత సంగీత విద్వాంసుడు పెమ్మరాజు సూర్యారావు మాట్లాడుతూ కర్నాటక సంగీత కచేరీలకు త్యాగరాజ స్వామి చూపించిన మార్గాన్నే ఇప్పటికీ అనుసరిస్తున్నట్లు చెప్పారు. విదుషీమణి కామరాజు అన్నపూర్ణ జ్యోతిప్రకాశన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కచేరీల్లో పోపూరి శ్యామసుందర్ (గుడివాడ), మల్లాది కార్తిక త్రివేణి, వడ్లమాని సుజనా సుబ్రహ్మణ్య శర్మ (చెన్నై), డాక్టర్ ద్వారం వి. కె. జి. త్యాగరాజు (విశాఖపట్నం) పలు త్యాగరాజ కృతులను గానం చేశారు. ఆయా కళాకారులకు గండూరి శ్రీనివాసమూర్తి, పెరవలి నందకుమార్, వి. మధుసూదన్ వాయులీనంతో, ఇంగువ ఆంజనేయశాస్త్రి, డాక్టర్ కందుల అనిల్‌కుమార్, పారుపల్లి సుబ్బరాయఫల్గుణ్, ఆర్. సుధాకర్ మృదంగంతో సహకరించారు.



మాట్లాడుతున్న సుధాకర్

నాటకానికి మరణం లేదు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎన్ని ప్రసారమాధ్యమాలు వచ్చినా, ఎంతటి సాంకేతిక దృశ్యవిధానాలు ఆవిష్కృతమైనా నాటకానికి దీటుగా నిలవలేవని, నాటకానికి మరణం లేదని విఖ్యాత రంగస్థల, చలనచిత్ర నటుడు డి. ఎస్. దీక్షితులు అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మకత, సంస్కృతి సమితి సౌజన్యంతో మహతి క్రియేషన్స్ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు నిర్వహించనున్న సాంఘిక నాటకోత్సవాలు సోమవారం మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో దీక్షితులు మాట్లాడుతూ నాటకం అమ్మఒడి లాంటిదని, తనను చేరవచ్చిన అందరినీ ఆదరిస్తుందన్నారు. ఇప్పటి నాటకాలు మంచి నాణ్యతతో వస్తున్నాయని, దీనికి సాంకేతిక నైపుణ్యాన్ని జోడిస్తే మరింత ప్రజారంజకంగా మారుతాయన్నారు. విశ్రాంత నాటకరంగ ఆచార్యులు మొదటి నాగభూషణశర్మ మాట్లాడుతూ నాటకాన్ని సమాజప్రతిబింబంగా అభివర్ణించారు. చలనచిత్ర నటుడు సుబ్బరాయశర్మ మాట్లాడుతూ విజయవాడ తనకు పుట్టినిల్లని, ఇక్కడే తొలిగా నాటకం వేసినట్లు చెబుతూ అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు. ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు పి. పాండురంగ, ఆకాశవాణి విశ్రాంత వ్యాఖ్యాత మాడుగుల రామకృష్ణ కూడా ప్రసంగించారు. రంగస్థల నటుడు, దర్శకుడు చింతా కబీర్‌దాసును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

సందేశాత్మకంగా సాగిన నాటకాలు: మొదటి రోజు తొలి ప్రదర్శనగా కొండెవరానికి చెందిన మణికంఠ ఆర్ట్స్ బృందం 'బంధాల బరువెంత' నాటకాన్ని ప్రదర్శించింది. జాస్తి రమాదేవి మూలకథకు చెలికాని వెంకట్రావు నాటకీకరణ, దర్శకత్వం వహించారు. ధన వ్యామోహంతో అనుబంధాలను దూరం చేసుకుంటున్న అన్నదమ్ములకు కనువిప్పు కలిగించేలా నాటకం సాగింది. సాంకేతిక విజ్ఞానం రోజురోజుకీ కొత్తపుంతలు తొక్కుతున్న నేటి యుగంలో మంత్రాలు, భూతాలు, దెయ్యాలంటూ మూఢనమ్మకాలతో జీవిస్తున్నవారికి కనువిప్పు కలిగించేలా సాగిన 'సారీ! రాంగ్ నెంబర్' నాటికను దిల్లీకి చెందిన లలిత కళావాహిని సభ్యులు ప్రదర్శించారు. ఎస్. ఎ. రావు రచనకు ఎం. కుసుమ దర్శకత్వం వహించారు.



కబీర్‌దాస్‌ను సత్కరిస్తున్న సుబ్బరాయశర్మ తదితరులు



'బంధాల బరువెంత' నాటకంలోని ఓ సన్నివేశం

మజ్దూర్ యూనియన్ రన్నింగ్ బ్రాంచి నిరసన

రైల్వేస్టేషన్ (విజయవాడ), న్యూస్‌టుడే: ఏఐఆర్ఎఫ్ పిలుపు మేరకు లోకో, రన్నింగ్, ఆపరేటింగ్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ సహాయ కార్యదర్శి వాసు మాట్లాడుతూ ఆర్ఏసీ 1980 ప్రకారం మైలేజ్ రేటు ఇవ్వాలని, ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని, రన్నింగ్ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని కోరారు. రన్నింగ్ బ్రాంచి కార్యదర్శి ప్రతాప్‌కుమార్, ఆపరేటింగ్ బ్రాంచి కార్యదర్శి టి. వి. ఎన్. ఆర్. కుమార్ మాట్లాడుతూ ఏఎల్పీల టూల్‌కిట్, ఎల్పీల జర్నల్స్ మోత ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ధనుంజయరావు, రన్నింగ్, ఆపరేటింగ్, లోకో కార్మికులు, యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న యూనియన్ నాయకులు

ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఉపవాస దీక్షలు

గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణమాదిగ హైదరాబాద్‌లో చేపట్టిన దీక్షలకు మద్దతుగా విజయవాడ నగర, జిల్లా శాఖల ఆధ్వర్యంలో సోమవారం అలంకార్ ధర్నా చౌక్‌లో ఉపవాస దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి మానికొండ శ్రీధర్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు సరికాదని ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకోవాలని కోరారు. వర్గీకరణకు అనుకూలంగా శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంటులో ఆమోదింపజేసేలా ముఖ్యమంత్రి కృషి చేయాలని కోరారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిల పక్షాన్ని దిల్లీ తీసుకెళ్లి కేంద్రంపై వత్తిడి తేవాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కాంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, చిట్టిబాబు, లింగాల నరసింహులు, నరసింహారావు, టోనిమాదిగ, సాగర్, వాణి మాదిగలు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జన్మభూమి కార్యక్రమాలకు ప్రత్యేక అధికారులు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ఒక్కో నియోజకవర్గానికి ఐ. ఎ. ఎస్., ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను నోడల్ అధికారులను నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అధికారులు ఆయా నియోజకవర్గాల్లో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొని రోజు వారి నివేదికలను ప్రభుత్వానికి అందిస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత నెల 29న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తిరువూరుకు కె. శారదాదేవి, కైకలూరు- డాక్టర్ బి. భాస్కరమూర్తి, పెడన- సుజాతశర్మ, మచిలీపట్నం- సి హెచ్. శ్రీధర్‌లను నియమించారు.

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 91 రిటైల్ ధర - 106, చికెన్ విత్ స్కిన్ - 148, చికెన్ స్కిన్‌లెస్ - 175

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.72 పైII. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

అల్లుడి చేతిలో అత్తదారుణ హత్య

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : పిల్లనిచ్చిన అత్తను అల్లుడే దారుణంగా నరికి చంపిన ఘటన సోమవారం సాయంత్రం ఆగిరిపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన చాటరాతి లక్ష్మి(38) తన కూతురు మనీషాను ఆగిరిపల్లి మండలం ఎం. సూరవరం గ్రామానికి చెందిన జక్కుల ఏసుబాబుకు ఇచ్చి వివాహం చేసింది. సుమారు నాలుగేళ్ల క్రితం ఘనంగా పెళ్లి చేసింది. అప్పటి నుంచి ఏసుబాబు మనీషాను అనుమానిస్తూ తరచూ వేధిస్తున్నాడు. ఈ విషయమై చాలా సార్లు పెద్దల సమక్షంలో పంచాయితీలు నడిచాయి. ఆఖరికి ఏసుబాబుకు సర్దిచెప్పారు. ఈ నేపథ్యంలో ఇంటి వద్ద శుభకార్యక్రమం ఉంది, ఇంటికి రావాలంటూ అల్లుడు అత్తను ఆహ్వానించాడు. దీంతో ఆమె సోమవారం ఎం. సూరవరం గ్రామానికి వచ్చింది. సాయంత్రం కూతురు మనీషా, మరిది రంగారావుతో కలిసి ద్విచక్ర వాహనంపై గోపవరం వెళ్లేందుకు బయలుదేరింది. అల్లుడు ఏసుబాబు మరో ద్విచక్రవాహనంపై వారిని వెంబడించాడు. మార్గమధ్యం మండల పరిధిలోని కొమ్మూరు గ్రామానికి వచ్చేసరికి అత్త వెళుతున్న బండిని ఆపాడు. మీతో మాట్లాడాలంటూ.. మాట కలపగా ఆమె కిందకు దిగింది. అప్పటికే తనతోపాటు తెచ్చుకున్న కత్తితో ఏసుబాబు విచక్షణ రహితంగా అత్తను నరికాడు. దీంతో లక్ష్మి అక్కడికక్కడే మృతిచెందింది. ఘటన అనంతరం నిందితుడు పరారైయ్యాడని, నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు ఎస్సై ఎం. లక్ష్మణ్ తెలిపారు.



ఘటనా స్థలంలో మృతిచెందిన లక్ష్మి

మద్యం తాగి వాహనాలు నడిపిన 60 మందిపై కేసు

విజయవాడ నేరవార్తలు: మద్యం తాగి వాహనాలు నడిపిన 60 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీపీ గౌతం సవాంగ్ ఆదేశాల మేరకు డీసీపీ కాంతిరాణాటాటా నేతృత్వంలో ట్రాఫిక్ పోలీసులు ఆదివారం రాత్రి 9 గంటల నుంచి అర్ధరాత్రి 3 గంటల వరకు డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలో మొత్తం 15 కూడళ్లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 60 మందిపై కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 2 కార్లు, 2 ఆటోలు, 56 ద్విచక్రవాహనాలను ఈ సందర్భంగా సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఏడీసీపీ టి. వి. నాగరాజు, ట్రాఫిక్ ఏసీపీలు, సీఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి సీనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

విజయవాడ క్రీడలు: జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి మూడు రోజుల పాటు మైలవరంలోని లక్కిరెడ్డి హనిమిరెడ్డి జిల్లా క్రీడాప్రాధికార సంస్థ స్టేడియంలో 3వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్స్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని ఆ సంఘం కార్యదర్శి జె. వెంకటేశ్వరరావు (కొండా) ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి జట్లు తలపడతాయని, లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించే ఈ ఛాంపియన్‌షిప్ నుంచి ప్రతిభగల క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైనవారు ఈ నెల 17వ తేదీ నుంచి బెంగళూరులో నిర్వహించే దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

3న డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ ఫెన్సింగ్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 3న హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్య కళాశాలలో వర్సిటీ పురుషుల ఫెన్సింగ్ జట్టును ఎంపిక చేస్తామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ. త్రిమూర్తి తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునాని, ఫిజియోథెరపీ, బీఎస్సీ (నర్సింగ్), బీఎస్సీ (ఎంఎల్‌టీ) కళాశాలల విద్యార్థులు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు తగు అర్హతా పత్రాలతో ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు ఉస్మానియా వైద్య కళాశాల వ్యాయామ విద్యా సంచాలకునికి రిపోర్టు చేయాలని సూచించారు.


పవర్ వీడర్

సాంకేతిక సాయం...
సాగు సులభం

పంటల సాగులో రైతులకు సాంకేతికతను చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. ఉద్యాన పంటలకు అనువైన అనేక రకాల యంత్ర పరికరాలను 50 శాతం రాయితీతో అందిస్తోంది. యంత్ర పరికరాలను ఉపయోగించడం వల్ల పని సులువుగా, తక్కువ సమయంలో పూర్తవుతుంది. కూలీల కోసం ఎదురుచూసే బాధ తప్పుతుంది. యంత్ర పరికరాలకు అధిక వ్యయం చేయాల్సి రావడంతో ప్రభుత్వం కొంత మొత్తాన్ని భరిస్తోంది. అయినప్పటికీ చాలా మంది రైతులు అవగాహనలేమితో రాయితీలను వినియోగించుకోవడం లేదు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని సాంకేతికతను ఉపయోగించుకొంటే సాగు మరింత సులువవుతుంది.

ఉద్యాన పంటలకు రాయితీపై పరికరాలు

అవగాహనతో వినియోగించుకుంటే మేలు

న్యూస్‌టుడే - గూడూరు

ఉద్యాన పంటల్లో కలుపు నిర్మూలన, చీడపీడల నివారణ తదితర పనులకు కూలీలు దొరక్క రైతులు నానాఅవస్థలు పడుతుంటారు. ఇంకా చాలామంది పాతపద్ధతులను అనుసరిస్తుండటంతో సస్యరక్షణ కోసం ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోంది. ఎత్తయిన మొక్కలకు, ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న పొలాలకు క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడం, ఏపుగా పెరిగిన గడ్డి నిర్మూలన వంటి పనులకు రైతులు కష్టపడాల్సి వస్తుంది. అందుబాటులో అనేక రకాల పరికరాలున్నా తక్కువ మంది మాత్రమే వినియోగించుకుంటున్నారు. చాలామందికి వీటి గురించి అవగాహన ఉండటం లేదు. జగ్గయ్యపేట, తిరువూరు, నూజివీడు, పశ్చిమకృష్ణాతో పాటు అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి వంటి మండలాల్లో మాత్రమే వీటి వినియోగం ఉంది. బందరుతోపాటు పలుప్రాంతాల్లో ఉద్యాన పంటలు ఉన్నా అవగాహన లేకపోవడంతో సాంకేతికతకు దూరంగా ఉంటున్నారు. అందుబాటులో ఉన్న ఆధునిక యంత్ర పరికరాలను వినియోగించుకుంటే శ్రమ తగ్గించుకోవడంతోపాటు తక్కువ సమయంలో పనులు పూర్తి చేసుకోవచ్చు.

తద్వారా అటు సమయం, ఇటు నగదు కూడా ఆదా అవుతుంది.

50 శాతం రాయితీపై...

జిల్లా వ్యాప్తంగా 1,07,175 హెక్టార్ల విస్తీర్ణంలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. మామిడి, జామ, అరటి, నిమ్మ, ఆయిల్‌పాం, కొబ్బరి, కోకో, పసుపు, మిరప, కూరగాయల పంటలతోపాటు వివిధ పూలతోటలు సాగు చేస్తున్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను 50శాతం రాయితీపై ప్రభుత్వం అందిస్తోంది. వీటిలో బ్రష్‌కట్టర్, పవర్‌వీడర్, ఇంజిన్ స్ప్రేయర్, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్ తదితర పరికరాలు ఉన్నాయి. వీటికి మరమ్మతులు తక్కువగా ఉండటంతోపాటు సామర్థ్యం కలిగి ఉంటాయి. బురదలో పనిచేసే అవసరం ఉండదు కాబట్టి ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఐదెకరాలలోపు వ్యవసాయం ఉన్న రైతులు 50 శాతం రాయితీతో వీటిని పొందవచ్చు. ఐదెకరాల పొలంపైన ఉన్న రైతులకు కూడా 40 శాతం రాయితీతో పరికరాలను అందిస్తున్నారు. కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకంతోపాటు బ్యాంకు ఖాతా, ఆధార్ నకళ్లతో అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు..


ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్‌తో పురుగు మందు పిచికారీ

పవర్ వీడర్

వ్యవసాయ పొలాల్లో ఉపయోగించే రొటోవేటర్ తరహాలోనే పవర్ వీడర్ పరికరం ఉంటుంది. దీనికి రెండు టిల్లర్లు ఇస్తారు. పొలం, కూరగాయలు, పండ్ల తోటల్లో దారుల మధ్య విపరీతంగా పెరిగిపోయే గడ్డిని తొలగించాలంటే అధిక సంఖ్యలో కూలీలు రోజుల తరబడి పనిచేయాల్సి వస్తుంది. పవర్‌వీడర్ యంత్రపరికరం ద్వారా గడ్డిని సులువుగా తొలగించవచ్చు. ఈ యంత్రం తొలగించిన గడ్డిని గుట్టలుగా పడేయకుండా, నేరుగా మట్టిలో కలిపేస్తుంది. దీని వల్ల భూమి కూడా సారవంతం అవుతుంది. ఎరువుల వినియోగం కూడా తగ్గుతుంది. ఈ యంత్రాన్ని పనిచేయించేందుకు కేవలం ఒక్కరు ఉంటే సరిపోతుంది.

ఇంజిన్ మౌంటెట్ స్ప్రేయర్

ఇదికూడా ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్ లాంటిదే. కానీ దీనికి ట్రాక్టరుకు బిగించాలి. ఈ యంత్రాన్ని ఒకచోట నేలపై పెట్టి 100 మీటర్ల పరిధి వరకు పంటకు క్రిమిసంహారక మందులు పిచికారీ చేయవచ్చు. ఎత్తుగా పెరిగిన పండ్ల చెట్లకు దీని ద్వారా మందులు సులువుగా కొట్టవచ్చు. రైతులు పురుగు మందులు పిచికారీ చేయాలంటే స్ప్రేయర్‌ను వీపునకు తగిలించుకుని పొలం అంతా తిరుగుతూ కష్టపడాలి. ఈ పనుకులకు కూలీలు కూడా ఎక్కువగా మొగ్గు చూపరు. ఈ యంత్రం వినియోగించుంటే అలాంటి సమస్యలు అన్నింటినీ పరిష్కరించుకోవచ్చు.

ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్

బందరు, గూడూరు, పెడన తదితర మండలాల్లో తక్కువ విస్తీర్ణంలో ఉద్యాన పంటలు సాగవుతుంటాయి. అవనిగడ్డ డివిజన్‌తోపాటు పశ్చిమకృష్ణాలో ఎక్కువ మొత్తం విస్తీర్ణంలో ఉద్యాన పంటలు సాగు చేస్తుంటారు. రైతులు కూరగాయలు, పండ్ల తోటల్లో యంత్ర పరికరాల ద్వారా చీడపీడల నివారణ చర్యలను సులభంగా చేపట్టవచ్చు. ఇందుకు 500 లీటర్ల సామర్థ్యం ఉన్న సింటెక్ ట్యాంకుతోపాటు 100 మీటర్ల పైపును ప్రభుత్వం అందిస్తోంది. ఈ ట్యాంకును ట్రాక్టర్‌పై ఉంచుకుని ఒకచోట నిలిపి 100 మీటర్ల పరిధి వరకు మందును సులభంగా పిచికారీ చేయవచ్చు. కూలీలు పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో అస్వస్థతకు గురికావడం వంటి వాటికి అడ్డుకట్ట వేయవచ్చు.


బ్రష్ కట్టర్

పొలంలో ఏపుగా పెరిగిన గడ్డిని కోయాలంటే రైతులు కొడవళ్లు పట్టుకుని నానాఅవస్థలు పడాలి. అన్నిచోట్లా కొడవళ్లతో కోయడానికి వీలు పడదు. బ్రష్ కట్టర్‌ను వినియోగించుకుంటే తక్కువ సమయంలో భూమిస్థాయికి గడ్డిని కత్తిరించగలదు. పొలంలోనే కాదు గట్లపైన పెరిగిన గడ్డిని కూడా తక్కువ సమయంలో సులువుగా తొలగించవచ్చు. రెండు బ్లేడులు ఇస్తారు. పండ్లు, కూరగాయల తోటల్లో దారుల మధ్య 2-3 అడుగుల విస్తీర్ణంలో పెరిగిన కలుపు గడ్డిని కూడా యంత్రం సాయంతో సులువుగా తొలగించుకునేందుకు అవకాశం ఉంటుంది.

సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు ప్రభుత్వం రాయితీపై యంత్రాలు అందజేస్తుంది. వీటిపై అవగాహన కల్పించేందుకు గోడపత్రికలు, సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నాం. కొందరు మాత్రమే వినియోగించుకుంటున్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నప్పటికీ, తక్కువ విస్తీర్ణం ఉండటంతో రైతులు అంతగా ముందుకు రావడంలేదు. కావాల్సిన వారు ఎవరైనా కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు.

- సుబ్రహ్మణ్యం, ఉద్యాన శాఖాధికారి, మచిలీపట్నం


తోటకు నీళ్లు పెడుతున్న మహిళ



చోదకుడు లేక.. చక్రం ఆగే...

రాష్ట్ర, జాతీయ రహదారులపై రయ్‌మంటూ పరుగులు తీయాల్సిన లారీ చక్రాలకు బ్రేకులు పడుతున్నాయి. డ్రైవర్ల కొరత తీవ్ర రూపం దాల్చటంతో చివరకు ఉనికి కోల్పోయే పరిస్థితి నెలకొంది. అనుభవం ఉన్నవారు సైతం ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ డ్రైవింగ్ వృత్తికి దూరమవుతున్నారు. ఫలితంగా వయసు మళ్లిన వారితో సరిపెట్టుకోవల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఈ వృత్తిలోకి అడుగుపెట్టేందుకు నేటి తరం ఆసక్తి చూపటం లేదు. ఆకాశాన్నంటుతున్న డీజిల్ ధరలు, టోల్‌గేట్ల బాదుడుతో తదితరాలతో ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వ్యవస్థ.. డ్రైవర్ల కొరతతో సంక్షోభంలో చిక్కుకుంది. రవాణా రంగానికి రాష్ట్రంలో గుండెగా చెప్పుకొనే కృష్ణా జిల్లాలో డ్రైవర్లు లేక 30 శాతం లారీలు రోడ్డెక్కటం లేదని అంచనా...

– తిరువూరు, న్యూస్‌టుడే

అనారోగ్యంతో వృత్తికి దూరం

ప్రస్తుతం రవాణా రంగంలో సరకు తరలించే వాహనాల డ్రైవర్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. సరిపడినంత మంది డ్రైవర్లు లేకపోవటంతో యజమానుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. పదేళ్ల క్రితం ఒక్కో లారీకి ఇద్దరేసి డ్రైవర్లు, క్లీనర్లు ఉండేవారు. 15 రోజుల చొప్పున విధులు చేస్తూ మిగిలిన 15 రోజులు విశ్రాంతి తీసుకుంటూ తిరిగి లారీ నడిపేవారు. ఈ రంగంలో ప్రాణాలను ఫణంగా పెట్టి వాహనాలు నడపటం, ఎక్కువసేపు సీట్లో కూర్చోవటం, రాత్రినక పగలనక గమ్యం చేరుకోవాలనే ఆతృతతో తగిన నిద్ర, సమయానికి ఆహారం లేకపోవటం వంటి కారణాలతో దీర్ఘకాలిక రుగ్మతల బారిన పడుతుంటారు. దీంతో పాటు మద్యం, ధూమపానం, గుట్కా, ఖైనీలు అలవాటు చేసుకోవటం వల్ల క్యాన్సర్, గ్యాస్, రక్తపోటు, మధుమేహం, మూత్రపిండాల వ్యాధులు వంటి సమస్యలు వేధిస్తున్నాయి. ఒకానొక దశలో లారీ డ్రైవర్లు, క్లీనర్లు అంటే పిల్లనిచ్చే పరిస్థితి లేకపోయింది. జీవన ప్రమాణాలు పెరగటం, ఇతరత్రా ఉపాధి అవకాశాలు మెండుగా ఉండటంతో ఈ రంగంలోకి వచ్చే వారి సంఖ్య నానాటికి తగ్గుముఖం పడుతూ లారీ యజమానులను కలవరపాటుకు గురిచేస్తోంది.

ఆటోలు, పాఠశాల బస్సులు నడుపుకొంటూ జీవనం

ఒకప్పుడు లారీ డ్రైవర్లుగా పనిచేసిన వారు ప్రస్తుతం ఆటోలు, పాఠశాలల బస్సులు నడుపుతూ జీవిస్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి అనుమతి ఉన్న లారీల్లోని సరకును ఇతర రాష్ట్రాల్లో దిగుమతి చేసి తిరిగి వచ్చేందుకు రోజుల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండాల్సి రావటం, ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తడంతో లైసెన్సు కలిగిన డ్రైవర్లు లారీలు నడపటానికి దూరమవుతున్నారు. కొంత మొత్తం కూడగట్టుకుని, మరికొంత ఫైనాన్స్ తీసుకుని కొనుగోలు చేసిన ఆటోలు నడుపుకుంటూ రోజుకు కనీసం నాలుగైదు వందలు సంపాదిస్తూ ఇంటి పట్టున ఉండటానికి ఇష్టపడుతున్నారు. ఆర్థికంగా అంతంతమాత్రంగా ఉన్న వారు పిల్లలను తరలించే విద్యాసంస్థల బస్సులు డ్రైవర్లుగా స్థిరపడుతున్నారు. ఉదయం, సాయంత్రం పనిచేస్తే నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేలు స్థానికంగానే ఉపాధి లభిస్తుండటంతో లారీల స్టీరింగ్ పట్టుకునేందుకు మక్కువ చూపటం లేదు. మరికొందరు ఆల్టింగ్ డ్రైవర్లుగా స్థానికంగానే రోజుకు రూ.వెయ్యి చొప్పున ఆదాయం సమకూర్చుకుంటున్నారు.




తిరువూరు లారీ స్టాండ్‌లో డ్రైవర్లు లేక నిలిచిన లారీలు

కృష్ణా జిల్లాలోనే గడిచిన కొన్నేళ్లలో 35 వేల మంది లారీ డ్రైవర్లు వృత్తి నుంచి తప్పుకొన్నారని అంచనా. రవాణా రంగం సంక్షోభం వైపు పయనిస్తుందనటానికి ఈ ఒక్క ఉదాహరణ నిదర్శనంగా నిలుస్తోంది.

తీవ్రరూపం దాల్చిన డ్రైవర్ల కొరత

షెడ్లకే పరిమితమవుతున్న లారీలు

ఆసక్తి చూపని నేటి తరం

యజమానుల అవస్థలు వర్ణనాతీతం

రాష్ట్రంలో రవాణా రంగానికి గుండెగా చెప్పుకునే విజయవాడ కేంద్రంగా పదేళ్ల క్రితం సుమారు 70 వేల వరకు లారీలు ఉండగా ఐదేళ్ల నాటికి ఆ సంఖ్య 30 వేలకు పడిపోయింది. రాష్ట్ర రాజధాని అమరావతి నేపథ్యంలో మళ్లీ లారీ సంఖ్య 45 వేలకు పెరిగింది. అదే స్థాయిలో మాత్రం డ్రైవర్లు లభించడంలేదు. ఒక్క డ్రైవరే దొరక్క అగచాట్లు పడుతున్న తరుణంలో చట్టంలోని మార్గదర్శకాలను చూపుతూ ఇద్దరు డ్రైవర్లను తప్పనిసరి చేయటంతో లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తిరుగుతున్న వాటిలో 80 శాతం ఒక్క డ్రైవర్‌తోనే నడుపుతుండగా, 90 శాతం లారీలకు క్లీనర్లే లేరు. రాష్ట్ర సరిహద్దులు దాటితే కేసులు రాస్తుండటంతో కొందరు యజమానులు ఇతర రాష్ట్రాలకు సరకు ఎగుమతి చేసే సాహసం చేయలేకపోతున్నారు. రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన లారీలు నాలుగైదు రోజులకు రోడ్డెక్కని పరిస్థితి. బీమా, పునరుద్ధరణ తదితరాలకు ఒక్కో లారీ యజమాని ఏడాదికి రూ.1.50 లక్షలు ముందుగానే ప్రభుత్వానికి చెల్లించి రోడ్డెక్కుతున్నారు.

- ప్రస్తుతం రవాణా రంగంలో 90 శాతానికి పైగా లారీల యజమానులే డ్రైవర్లుగా కొనసాగుతున్నారు.
- అనారోగ్య కారణాలతో వృత్తికి దూరమవుతున్న 40 శాతం మంది చోదకులు
- దేశీయ సరకు రవాణాలో 80 శాతం లారీలదే భాగస్వామ్యం ఉంది.
- తెలుగు రాష్ట్రాల్లో డ్రైవర్ల కొరతతో 50 వేలకు పైగా లారీలు షెడ్లకే పరిమితం కాగా కృష్ణాజిల్లాలో 30 శాతం లారీలు నిలిచాయి.
- తెలుగు రాష్ట్రాల్లో 5 లక్షలకు పైగా లారీలు ఉండగా ఒక్క కృష్ణా జిల్లాలోనే 45 వేలకు పైబడి ఉన్నాయి.

అధిగమించేందుకు దృష్టి సారించినా..

సమస్యను అధిగమించే దిశగా లారీ ఓనర్స్ అసోసియేషన్, ప్రభుత్వం దృష్టిసారించినా నేటితరం ఆసక్తి చూపకపోవటంతో లోటును భర్తీ చేయటానికి అవరోధంగా మారింది. పెద్ద వాహనాలు నడిపేందుకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు లేకపోవటంతో యజమానులే డ్రైవర్ల అవతారమెత్తి లారీలను సొంతంగా నడపాల్సిన పరిస్థితి నెలకొంది. రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన వాహనాలను ఇళ్ల ముందే నిలుపుకోవల్సి వస్తోందని యజమానులు వాపోతున్నారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న కిరాయిల నేపథ్యంలో ఒకవేళ దొరికినా డ్రైవర్ల కొరత కొత్త చిక్కులను తెచ్చిపెడుతోంది. కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 17 వేల మందికి శిక్షణ ఇచ్చినా ఇంకా కొరత వేధిస్తూనే ఉంది. బ్యాచ్‌కు 16 మంది చొప్పున పది బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చే అవకాశం ఉన్నా యువత మాత్రం వెనుకంజ వేస్తోంది. మరోవైపు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 600 మందికి శిక్షణ ఇచ్చేందుకు ప్రకటించగా కేవలం 60 మంది మాత్రమే ముందుకు వచ్చారు.

కొరతను అధిగమించే ప్రయత్నం

డ్రైవర్ల కొరతను అధిగమించటానికి అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవింగ్ స్కూల్ నిర్వహిస్తున్నాం. 32 రోజుల పాటు శిక్షణ ఇస్తూ సుశిక్షితులైన డ్రైవర్లను తయారు చేస్తున్నాం. నేర్చుకున్న వారు కొద్దికాలం తరువాత ఆటోలు, ప్రైవేట్ బస్సులు, ట్రాక్టర్లు, మినీలారీలు నడపటానికి వెళ్తున్నారు. తిరిగి సమస్య మొదటికొస్తోంది. ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నా యువత ముందుకు రాకపోవటం వల్ల ఇబ్బందిగా ఉంది. లారీ నెలకు 6 వేల కిలోమీటర్లు మాత్రమే తిరుగుతుంది. వేగం 60 కిలోమీటర్లకు మించదు. దూరప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు మార్గంమధ్యలో విశ్రాంతి తీసుకుంటూ తిరిగి పయనం సాగిస్తున్నారు. వాస్తవంగా చెప్పాలంటే గౌరవప్రదమైన వృత్తే అయినా సమాజంలో ఉన్న చిన్నచూపు వల్ల యువత రావటం లేదు.

– సుంకర రమేశ్‌బాబు, కృష్ణా జిల్లా లారీ అసోసియేషన్ కార్యదర్శి

రోజుకు రూ.వెయ్యి ఇస్తామన్నా దొరకటం లేదు



డ్రైవర్ల కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. తిరువూరులో పదేళ్ల క్రితం 500 లారీలు ఉండగా, రెండేళ్ల క్రితం 300కు పడిపోయాయి. ప్రస్తుతం 170 వరకు ఉన్నాయి. వీటిలో 30 నుంచి 40 లారీలకు డ్రైవర్లు లేకపోవటంతో లారీ స్టాండ్‌లో ఉంటున్నాయి. రోజుకు రూ.వెయ్యి ఇస్తామన్నా డ్రైవర్లు దొరకటం లేదు. దీంతో కిరాయి వచ్చినప్పుడు మా లారీకి నేనే డ్రైవర్‌గా వెళ్తున్నాను. దీనికి తోడు ప్రభుత్వం తరచూ నిబంధనలను మార్చుతుండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో అడుగుపెట్టే పరిస్థితి లేకపోయింది. సరిహద్దు దాటాలంటే వారానికి రూ.2వేలు చెల్లించాల్సి వస్తోంది. **– వెంకటేశ్వరరావు, లారీ యజమాని**

ఇద్దరు డ్రైవర్లు లేకపోతే రోడ్డెక్కే పరిస్థితి లేదు

ఒక డ్రైవర్ లేకనే అవస్థలు పడుతున్నాం. ఇది చాలదన్నట్లు ఇద్దరు డ్రైవర్ల నిబంధన కొత్త చిక్కులు తెచ్చిపెడుతోంది. దీంతో రోడ్డెక్కే పరిస్థితి లేకపోయింది. పదో తరగతి విద్యార్హత ఉంటేనే డ్రైవింగ్ లైసెన్సు ఇస్తున్నారు. చదువుకున్న యువత ఈ రంగంలోకి వచ్చేందుకు ఆసక్తి చూపటం లేదు. క్లీనర్ నుంచి డ్రైవర్‌గా వచ్చిన వాడికి చదువు లేకపోవటంతో లైసెన్సు మంజూరు చేయటం లేదు. వాస్తవంగా డ్రైవర్ల కొరతతో రవాణా రంగం మనుగడకే ముప్పుగా ఉంది.


– పుత్రేల వెంకన్న, డ్రైవర్




తీరం.. వలస పక్షుల సమాహారం

ప్రతి ఏటా ఓ కొత్తరకం పక్షుల గుంపు వచ్చి తీర ప్రాంతవాసులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. గత ఏడాది సీగల్ పక్షులు కనువిందు చేయగా.. ఇప్పుడు సాండ్‌పైపర్ల వంతైంది. ఇవి ఎక్కువగా మడ అడవులు ఉన్న ప్రాంతాలను ఇష్టపడతాయి. మచిలీపట్నం మండలంలోని కానూరు, పెదపట్నం తీరప్రాంతాల్లో గుంపులుగుంపులుగా తిరుగుతూ సందడి చేస్తున్నాయి. చిన్నచిన్న సముద్ర అలలకు ఎదురుగా వెళ్తూ అందులో వచ్చే కీటకాలను ఆహారంగా తీసుకుంటున్నాయి. ఎక్కువగా చలికాలంలో ఈ గుంపులు కనిపిస్తాయి..

– చిత్రాలు.. ఈనాడు, మచిలీపట్నం





ఉపకారం.. పేద విద్యార్థులకు వరం

విస్సన్నపేట, న్యూస్‌టుడే

వివిధ సామాజిక వర్గాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని విద్యార్థులందరికీ ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అమల్లోకి తీసుకురానున్న ఉపకార వేతనాలను జన్మభూమి గ్రామసభల్లో ప్రకటించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సభల్లో ఆయా గ్రామాల్లో అర్హులైన విద్యార్థుల పేర్లు ప్రకటించి, హామీ పత్రాలు పంపిణీ చేయనున్నారు. సంక్రాంతి పండగ సమయానికి నేరుగా విద్యార్థుల ఖాతాల్లో ఉపకార వేతనాలకు సంబంధించిన నగదును సర్కారు జమ చేయనుందని అధికారులు తెలిపారు.

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఆయా వర్గాల సంక్షేమ శాఖల ద్వారా గతం నుంచి ప్రభుత్వం ఉపకార వేతనాలను పంపిణీ చేస్తోంది. ఈక్రమంలో అగ్రవర్ణ సామాజిక వర్గాల్లో పుట్టి పేదరికంలో చదువు కొనసాగిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉపకార వేతనాలను అందించే దిశగా చర్యలు తీసుకుంది. ఈ ఏడాది చేపట్టిన సామాజిక సర్వే ఆధారంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని పిల్లల వివరాలను ముందుగా సేకరించారు. వెలుగు గ్రామైక్య సంఘాల ద్వారా ఆయా కుటుంబాల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, ఐటీఐ వంటి వృత్తి విద్యనభ్యసిస్తున్న వారి వివరాలతో జాబితా రూపొందించారు. ఈ విద్యార్థుల బ్యాంకు ఖాతా నెంబర్లతో తుది జాబితా రూపొందించి, గతంలోనే ప్రభుత్వానికి నివేదిక పంపారు. జిల్లాలో లబ్ధికి అర్హులైన 1,27,946 మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉపకార వేతనాలను అందించనుంది. ఒక్కొక్కరికి రూ.1,200 చొప్పున పంపిణీ చేసేందుకు నిర్ణయించింది.

నేటి నుంచి హామీ పత్రాల పంపిణీ

సంక్రాంతికి జమకానున్న నగదు



సర్వే ఆధారంగా..

వెలుగు గ్రామైక్య సంఘాలు సాధికార సర్వే నివేదికల ఆధారంగా రూపొందించిన విద్యార్థులు, వారి ఖాతా సంఖ్యలతో కూడిన హామీ పత్రాలను జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామసభల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ హామీ పత్రంలో ఉన్న నగదు, జన్మభూమి గ్రామ సభలు ముగిసిన వెంటనే వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేయనున్నామని వివరించాలని జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే అన్ని మండలాల వెలుగు ప్రాంతీయ కోఆర్డినేటర్లు, ప్రాజెక్టు అధికారులకు సూచనలిచ్చారు.

నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల సంఖ్య

మచిలీపట్నం	: 5783
గుడివాడ	: 7,732
నూజివీడు	: 7,732
జగ్గయ్యపేట	: 7,951
తిరువూరు	: 10,416
పెడన	: 6,412
పామర్రు	: 4,894
మైలవరం	: 8,927
పెనమలూరు	: 11,327
కైకలూరు	: 8,473
నందిగామ	: 8,823
గన్నవరం	: 10,836
అవనిగడ్డ	: 8,384
విజయవాడ నగరం	: 20,227
విజయవాడ అర్బన్	: 29


ముత్యాలమ్మకు చాక్లెట్లతో అలంకరణ

గంపలగూడెం గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని సోమవారం భక్తులు చాక్లెట్లతో అందంగా అలంకరించారు. కొత్త సంవత్సరం సందర్భంగా అందరికి శుభాలు జరగాలని కోరుకుంటూ తియ్యదనానికి చిహ్నంగా అమ్మవారి మూలవిరాట్‌ను చాక్లెట్లతో తీర్చిదిద్దారు. ఉదయం నుంచి గ్రామస్థులు ముత్యాలమ్మను దర్శించుకుని పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, గంపలగూడెం

ప్రతిభ

TENTH
Social Studies

What was the previous name of WTO?

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?

1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు. తద్వారా కీర్తిప్రతిష్ఠలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్పి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బండూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్నే గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణా దృష్టితో కాకుండా సంశ్లేషణా దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతరదృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్

39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	

కాలమానపట్టిక ఆవిష్కరణ



కాలమానపట్టికను ఆవిష్కరిస్తున్న ఉపరవాణా కమిషనర్ ఇ.మీరాప్రసాద్

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో వస్తున్న అన్ని సర్వీసులను పరిష్కరించటంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని ఉపరవాణా కమిషనర్ ఇ.మీరాప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 రూపొందించిన కాలమానపట్టికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీరాప్రసాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, లైసెన్సులకు సంబంధించి పెండింగ్ లేకుండా పరిష్కరిస్తున్నారన్నారు. రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 అధ్యక్ష, ఉపాధ్యక్షులు డి. శ్రీనివాస్, ఎం.రాజబాబులు మాట్లాడుతూ ఉద్యోగులు ఆన్‌లైన్ సేవలను ఎప్పటికపుడు ప్రజలకు అందిస్తుండటంతో జిల్లాలో మంచి పేరు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, భద్రాచలం, ఆర్వోలు వెంకటేశ్వరరావు, డి.ఎస్.ఎన్.మూర్తి, బుజ్జి, సరేష్, రామ్మోహనరావు, ధనలక్ష్మి, విద్యావతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

జగన్మాత సేవలో హీరోయిన్ తమన్నా



పాత ఆశీర్వచన మండపంలో తమన్నా

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను ప్రముఖ హీరోయిన్ తమన్నా, తల్లి రజనీ భాటియాతో కలిసి నూతన సంవత్సరం మొదటి రోజైన సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రైవేటు సెక్యూరిటీ వచ్చినప్పటికీ తమన్నాను గుర్తించిన పలువురు ఆమెతో మాట్లాడేందుకు, సెల్ఫీలు దిగేందుకు పోటీ పడటంతో తోపులాట చోటుచేసుకుంది. అతి కష్టం మీద ఆమెను మల్లికార్జున మహా మండపం లిఫ్టు మార్గం వద్దకు చేర్చారు. తొలుత దేవస్థానం సిబ్బంది కూడా ఆమెను దర్శనం చేయించేందుకు పోటీపడ్డారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా.. దేవస్థానం సిబ్బంది అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. దుర్గగుడి విశిష్టతను వైదిక కమిటీ సభ్యుడు శంకరశాండిల్య ఆమెకు వివరించారు.

రాజధాని నిర్మాణానికి పునరంకితం కావాలి

సీఆర్డీఏ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



సహోద్యోగికి కేక్ తినిపిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: గత మూడేళ్లలో ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఈ నూతన సంవత్సరంలోనూ అదే కృషిని మరింతగా కొనసాగిస్తూ రాజధాని నిర్మాణానికి పునరంకితం కావాలని సీఆర్డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ పిలుపునిచ్చారు. సీఆర్డీఏ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి, అధికారులు, ఉద్యోగులు, రాజధానికి భూములిచ్చిన రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఐదు నెలల్లో గ్రీవెన్స్ సెల్ పనులన్నీ పూర్తిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నూతన సంవత్సరం తొలిరోజే అప్పగించామని చెప్పారు. 2018.. రాజధాని నిర్మాణాలు పూర్తిచేసే సంవత్సరమని కమిషనర్ అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఈ ఎం.ఎ.షుకూర్, ఇంజినీరింగ్ బృందాన్ని అభినందించారు. ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహరరావు, అదనపు కమిషనర్లు సగిలి షణ్మోహన్, బీఎల్ చెన్నకేశవరావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అజ్ఞాతవాసి సంచారంపై ప్రధానార్చకుడికి తాఖీదు?

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గగుడి మూసి వేసిన తరువాత అంతరాలయంలో దేవస్థానానికి సంబంధం లేని సంచరించడంపై వివరణ కోరుతూ ప్రధానార్చకుడు బద్రీనాథ్ బాబుకు ఈవో తాఖీదు ఇచ్చినట్లు తెలిసింది. అజ్ఞాతవాసి సంచారంపై పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు రావడంతో పాటు పాలకమండలి సభ్యులు కూడా ప్రశ్నించిన నేపథ్యంలో ఈవో సూర్యకుమారి స్పందించి ప్రధానార్చకుడికి మెమో ఇచ్చినట్లు సమాచారం. అర్ధరాత్రి వరకు గుడి తలుపులు తీసి శుభ్రం చేసిన విషయం దేవస్థానంలోని వైదిక కమిటీకి కూడా తెలియదని అంటున్నారు. లోపల మహిషాసురమర్ధని దేవి అలంకారం చేశారనే ప్రచారం కూడా సాగుతోంది. అసలు ఆ వ్యక్తి ఎవరో? ఎందుకు వచ్చినట్లు? అర్ధరాత్రి వేళ అతనికి అక్కడ ఏం పని తదితర విషయాలు తెలియాల్సి ఉంది. దీనిపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని దేవాదాయ శాఖా మంత్రి మాణిక్యాలరావు దృష్టికి కూడా తీసుకువెళ్లారు. అర్ధరాత్రి దుర్గగుడి అంతరాలయ తలుపులు తీసిన విషయాన్ని ఆయన తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. అయితే ఈవో అనుమతి తీసుకున్న తరువాతే అంతరాలయాన్ని శుద్ధి చేసి మాలిన్యాలను తొలగించామని ప్రధానార్చకుడు బద్రీనాథ్ చెబుతున్నారు.

బంగారం కోసం వృద్ధురాలి హత్య!

వింజరంపాడు (పెదపారుపూడి), న్యూస్‌టుడే : బంగారం కోసం ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని హత్య చేసిన ఘటన పెదపారుపూడి మండలంలోని వింజరంపాడు గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గోగంటి గంగాభవాని (60) ఆదివారం రాత్రి సమీపంలో ఉన్న తన కుమార్తె ఇంటికి వెళ్లి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని తిరిగి ఇంటికి వచ్చింది. అనంతరం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె ధరించిన విలువైన బంగారు ఆభరణాల కోసం ఆమెను హతమార్చారు. ఈ విషయాన్ని సోమవారం వేకువజామున స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు పెదపారుపూడి ఎస్సై దుర్గాప్రసాద్ సీఐ శివశంకర్ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం రంగంలో దిగి ఆమె శరీరంపై ఉన్న రక్తపు మరకలను పరిశీలించింది. జాగిలంతో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

కనుల పండువగా నటరాజస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న రుత్వికులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై నటరాజ స్వామి ఆర్ద్రోత్సవాల్లో భాగంగా సోమవారం శివకామసుందరీదేవి సమేత నటరాజ స్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉదయం మూలమంత్ర హవనాలు, మండప పూజలు నిర్వహించారు. రాత్రి 10.30 గంటలకు శివకామ సుందరీ దేవి సమేత నటరాజస్వామి వార్ల కల్యాణాన్ని రుత్వికులు వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య నిర్వహించారు. రాత్రి 10.30 నుంచి 12.30 గంటల వరకు నటరాజస్వామికి అభిషేకం, అన్నాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, ఈవో సూర్యకుమారి, ప్రధానార్చకుడు దుర్గాప్రసాద్, మల్లేశ్వరశాస్త్రి, వైదిక కమిటీ సభ్యులు శంకరశాండిల్య, రామకృష్ణశాస్త్రి పాల్గొన్నారు.

శాశ్వత ధర్మకర్తకు దక్కని ఆహ్వానం

నటరాజస్వామి ఆలయాన్ని దేవస్థానాన్ని స్వాధీన పరిచిన శాశ్వత ధర్మకర్త వారసులకు కల్యాణానికి సంబంధించిన ఆహ్వానం అందలేదు. వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత ధర్మకర్త వారసురాలైన విశ్రాంత ఏఈవో విజయలక్ష్మి కల్యాణంలో పాల్గొనేందుకు రాగా టిక్కెట్టు కొన్న ఉభయదాతలకు మాత్రమే పాల్గొనేందుకు అవకాశం ఇవ్వమని అధికారులు ఆదేశించారని చెప్పడంతో ఆమె నిరాశగా వెనుదిరిగారు.

నేటి నుంచి పంచాయతీల్లో క్రీడా పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో పలు అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని పోటీలను విజయవంతం చేయాలన్నారు.

మాగాణి మినుము, పెసరలో యాజమాన్యం



వరి మాగాణుల్లో అపరాలను సార్వా, దాళ్వా వరి తర్వాత సాగు చేస్తారు. మాగాణి మినుము, పెసర సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కృష్ణా జిల్లా ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జె.పద్మావతి, డాక్టర్ కె.నాగేంద్ర రావు, డాక్టర్ కె.శ్రీనివాసరావు, బి.హరిరామ్‌కుమార్ తెలిపారు. వరి మాగాణుల్లో పెసర కంటే మినుమును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో వరి కోయడానికి రెండు, మూడు రోజుల ముందు మినుము లేదా పెసర విత్తనాన్ని వెదజల్లుతారు. ఈ విధంగా చల్లిన విత్తనం మొలిచి వరికోసిన తర్వాత భూమిలో మిగిలిన తేమను, భూసారాన్ని వినియోగించుకుని పంట చేతికి వస్తుంది. ఈ సాగులో దుక్కి తయారీ, ఎరువులు వేయడం, కలుపు తీయడం ఉండదు. వరి మాగాణులకు అనువైన మినుము, పెసర రకాలను ఎంచుకోవడం, ఈ పంటలకు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు.

విత్తన మోతాదు: మాగాణి మినుముల్లో ఎకరానికి 16-18 కిలోలు, పెసరలో ఎకరానికి 18-12 కిలోల విత్తనాన్ని ఒక చదరపు మీటరుకు సుమారుగా 35 మొక్కలు ఉండే విధంగా వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు. కనుక సిఫార్సుకు మించకుండా విత్తనం చల్లడం, పొలంలో సరైన సాంద్రతలో మొక్కలు ఉండటట్లు చల్లితే మంచి ఫలితాలు వస్తాయి. వరి పొలంలో నుంచి నీరు తీసిన తర్వాత రోజు విత్తనం చల్లి, వరి పైరును రెండురోజుల తర్వాత కోయాలి. అలాగాక విత్తనం చల్లినవెంటనే వరికోసిన పొలాల్లో పంట చివరిదశలో బెట్టకు గురయ్యే ప్రమాదం ఉంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజబ్ లేదా కార్బండజమ్ 2.5 గ్రాములు + ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. పైరు విత్తడానికి 24 నుంచి 48 గంటల ముందు పట్టించి ఆరబెట్టి విత్తడం ద్వారా.. తొలి దశల్లో వచ్చే తెగుళ్లు, రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. రైజోబియం కల్చరు 20 గ్రాములు కిలో విత్తనానికి విత్తే గంట ముందు పట్టించి విత్తితే.. నత్రజని స్థిరీకరణ బాగా జరిగి, అధిక దిగుబడి వస్తుంది.

–న్యూస్‌టుడే, ఘంటసాల (కృష్ణాజిల్లా)

కొబ్బరిలో కొమ్ముపురుగు



కొమ్ముపురుగు



పురుగు కత్తిరించిన ఆకులు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వ భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వ కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వ భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయినచెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్నభాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్(50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వ ఆకుల వలయాలలో వేపపిండి లేదా వేప గింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

గమనిక:
01.1.2018 నుంచి మ్యాచ్‌లువీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతాయి. క్రీడాకారులు నిర్దేశించిన సమయానికి రావాలి. పదో తరగతి అసలు మార్కుల జాబితా, ఐడీ కార్డులు విధిగా తీసుకు రావాలి.

బ్యాట్స్‌మెన్ జోరు... పరుగుల హోరు

రసవత్తరంగా స్ప్రైట్ ఈసీసీ-కప్

నారాయణ విద్యా సంస్థల సహకారంతో స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. సోమవారం జరిగిన పోటీలు హోరాహోరీగా సాగాయి. అటు బ్యాటింగ్‌లో పరుగుల వర్షం ఇటు బౌలింగ్‌లో హ్యాట్రిక్ వికెట్లు నమోదవడం అభిమానులను అలరించింది. జూనియర్స్ విభాగంలో జరిగిన పోటీల్లో పీబీ సిద్ధార్థ, కేబీఎన్ కళాశాలల జట్లు విజయం సాధించాయి. సీనియర్స్ విభాగంలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల, ధనేకుల ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలల జట్లు ప్రత్యర్థి జట్లపై గెలిచాయి.

– కానూరు, న్యూస్‌టుడే


కేబీఎన్ జూనియర్ కళాశాల జట్టు ఆనందహేల


విజయం సాధించిన పీబీ సిద్ధార్థ జట్టు


ఎస్ఆర్ఆర్‌సీవీఆర్ జట్టు జయకేతనం

తొలి మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ జట్టు విజయం


పవన్

జూనియర్స్ విభాగంలో జరిగిన తొలిమ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల జట్టు ఆంధ్ర లయోలాపై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన లయోలా బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన పీబీ సిద్ధార్థ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసింది. ఆ జట్టులో ప్రసాదు 17, కల్యాణ్‌కుమార్ 13 పరుగులతో రాణించారు. లయోలా బౌలర్ సాయి 3 వికెట్లు తీశాడు. ఛేదనలో లయోలా వైఫల్యం చెందింది. నిర్ణీత ఓవర్లలో 47 పరుగులకు ఆలౌట్ అయింది. పీబీ సిద్ధార్థ బౌలర్ పవన్ నిప్పులు చెరిగే బంతులతో 6 వికెట్లు తీయగా, మరో బౌలర్ హరికిరణ్ 2 వికెట్లతో విజయంలో పాలు పంచుకున్నాడు. బౌలర్ పవన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ జయకేతనం


హరి

సీనియర్స్ విభాగంలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల జట్టు, పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలపై 7 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. టాస్ గెలిచిన పొట్టి శ్రీరాములు జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది. ఆ జట్టులో బ్యాట్స్‌మెన్ పవన్, హరి చెరో 16 పరుగులు చేశారు. పొట్టి శ్రీరాములు జట్టులో బౌలర్లు సూర్య, ఓబులేసు చెరో రెండు వికెట్ల చొప్పున తీశారు. ఛేదనలో పొట్టి శ్రీరాములు జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసి పరాజయం పాలైంది. ఆ జట్టులో బ్యాట్స్‌మెన్ ప్రకాష్ 17, మురళి 13 పరుగులు చేశారు. ఎస్ఆర్ఆర్ బౌలర్లలో హరి 4, అశోక్ ఒక వికెట్ తీశారు. హరికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

సత్తా చాటిన కేబీఎన్ జట్టు


పృథ్వీప్రశాంత్

మరో మ్యాచ్‌లో కేబీఎస్ జూనియర్ కళాశాల జట్టు శ్రీవిద్యా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలపై 31 పరుగుల తేడాతో గెలిచింది. టాస్ గెలిచిన కేబీఎన్ జట్టు బ్యాటింగ్ చేపట్టి, నిర్ణీత 10 ఓవర్లలో 69 పరుగులు చేసింది. జట్టులో బ్యాట్స్‌మెన్ పృథ్వీ ప్రశాంత్ 27, సమీర్ 34 పరుగులు చేశారు. శ్రీవిద్య బౌలర్లలో జీవన్ 2 వికెట్లు తీశాడు. 70 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీవిద్యా బ్యాట్స్‌మెన్ 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 38 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. కేబీఎన్ బౌలర్లు రియాజ్ 3, పృథ్వీ ప్రశాంత్ 2 వికెట్లు తీశారు. ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచిన పృథ్వీ ప్రశాంత్‌ను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది.


గెలిచిన దనేకుల ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు

6 వికెట్ల తేడాతో ధనేకుల గెలుపు


రఘు

మరో మ్యాచ్‌లో ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ జట్టుపై 6 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ గెలిచిన ధనేకుల ప్రత్యర్థి జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ధనేకుల బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేస్తూ, క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో నిమ్రా జట్టు 48 పరుగులకు ఆలౌట్ అయింది. ధనేకుల జట్టులోని బౌలర్ రఘు హ్యాట్రిక్ తీసి ప్రత్యర్థి జట్టు వెన్నువిరిచాడు. కాగా రఘు గత మ్యాచ్‌లోనూ హ్యాట్రిక్ తీయడం విశేషం. నిమ్రా జట్టులో బ్యాట్‌సమెన్ షోయబ్ 24 పరుగులు చేశాడు. ఛేదనలో ధనేకుల జట్టు 8 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి 49 పరుగులు చేసి ఘన విజయం సాధించింది, హ్యాట్రిక్ హీరో రఘు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్నాడు.

నేటి మ్యాచ్‌లు »»»

జూనియర్స్ విభాగం
- ❖ ఎంవీఆర్ పాలిటెక్నిక్ కళాశాల × నలందా విద్యానికేతన్
- ❖ శ్రీగాయత్రి జూనియర్ కళాశాల × ఉషారామా పాలిటెక్నిక్ కళాశాల

సీనియర్స్ విభాగం
- ❖ పీబీ సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ × నలందా డిగ్రీ కళాశాల
- ❖ లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ×నిమ్రా కాలేజీ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్

రేపటి మ్యాచ్‌లు »»»

జూనియర్స్ విభాగం
- ❖ రాజీవ్‌గాంధీ ఐఐఐటీ × కాకతీయ జూనియర్ కళాశాల
- ❖ పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల × 2వ తేదీ రెండో మ్యాచ్ విజేత

సీనియర్స్ విభాగం
- ❖ ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ × శ్రీవిద్యాఅకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్
- ❖ ఆంధ్ర లయోలా డిగ్రీ కళాశాల × ఆంధ్ర లయోలా ఇంజనీరింగ్ కళాశాల

'చర్చ' సవాళ్లతో పోలీసులు అప్రమత్తం

ప్రకాశం బ్యారేజీ వద్ద సిబ్బంది మోహరింపు

కృష్ణలంక, న్యూస్‌టుడే: అవినీతిపై బహిరంగ చర్చకు ఇటీవల తెదేపా, వైకాపా నాయకులు సవాళ్లు విసురుకున్న నేపథ్యంలో సోమవారం ప్రకాశం బ్యారేజీ వద్ద పోలీసులు మోహరించారు. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య విసిరిన సవాల్‌ను స్వీకరించిన వైకాపా నాయకులు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి బయలుదేరనున్నట్లుగా వచ్చిన ముందస్తు సమాచారంతో పోలీసులు శనీశ్వరాలయం, ప్రకాశం బ్యారేజీ పరిసర ప్రాంతాల్లో వెస్ట్‌జోన్ ఏసీపీ రామకృష్ణ, కృష్ణలంక సీసీ చంద్రశేఖర్‌ల నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు చేపట్టారు. అయితే ఆయా పార్టీల నాయకులెవ్వరూ బ్యారేజీ పరిసరాలకు రాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.


జగన్ లేదా విజయసాయిరెడ్డి హాజరవ్వాలి: జగన్ అవినీతిపై తాను విసిరిన సవాల్‌ను స్వీకరించి ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ లేకుంటే విజయసాయిరెడ్డి మాత్రమే చర్చకు హాజరవ్వాలని అప్పుడే స్పష్టం చేశానని సోమవారం వర్ల రామయ్య పేర్కొన్నారు. చర్చావేదికను సిద్ధార్థ కళాశాల ఆడిటోరియం, బార్ అసోసియేషన్ హాలుగా పేర్కొంటూ న్యాయకోవిదులు, సీనియర్ పాత్రికేయుల సమక్షంలో నిర్వహించాలని చెప్పానని తెలిపారు. ఆ పార్టీకి చెందిన దిగువ స్థాయి నాయకులతో చర్చలో పాల్గొనేది లేదని స్పష్టం చేశారు.

పారిపోయారు: వైకాపా: బహిరంగ చర్చకు తాము సిద్ధమైనా.. సవాల్ విసిరిన వర్ల రామయ్య పారిపోయారని వైకాపా నాయకులు వ్యాఖ్యానించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ చంద్రబాబు అవినీతిపై తాము సాక్ష్యాధారాలతో సిద్ధంగా ఉన్నామని.. ప్రకాశం బ్యారేజీ, బార్ అసోసియేషన్ వద్ద తమ పార్టీ నాయకులు ఉన్నారని.. ఎక్కడ వెతికినా ఆయన జాడ కనిపించలేదన్నారు. ఈ ఏడాది డిసెంబరు 31దాకా సమయాన్ని ఇస్తున్నామని.. చర్చలో సహకరించేందుకు మంత్రి లోకేష్‌నుగానీ, ఇతరులనుగానీ వెంట తెచ్చుకోవచ్చని చెప్పారు. వైకాపా నాయకులు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, టీజేఆర్ సుధాకర్ బాబు, పైలా సోమినాయుడు, భవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థ పురోగతికి కృషి చేయండి

ఇబ్రహీంపట్నం,న్యూస్‌టుడే: ఉద్యోగులంతా సమన్వయంతో సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని జెన్‌కో ఎండీ విజయానంద్ పేర్కొన్నారు. ఏపీ జనరేటింగ్ ఎంప్లాయిస్ యూనియన్(1535) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం ఇబ్రహీంపట్నంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ సంస్థ పురోగతికి ఉద్యోగులు కట్టుబడి ఉండాలన్నారు. విద్యుత్తు ఉత్పత్తిలో ఎన్టీటీపీఎస్‌ను ప్రథమ స్థానంలోనే ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ అన్నే శ్రీనివాస్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రాధాకృష్ణ, మధుబాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది. ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.

■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.






> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



– **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.




1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు 'రుచి': ఘుమఘుమలు 'వెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ. 10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: గుండె ఆరోగ్యం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: చర్మ సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: మధుమేహం (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: ENT (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ చాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్శీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్ధనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰ , 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

జన్మభూమిలో ఉపకరణాలు, రుణాలు

ఏర్పాట్లపై చంద్రబాబుకు వీసీలో వివరించిన కలెక్టరు లక్ష్మీకాంతం



వెలగపూడి నుంచి సీఎం చంద్రబాబు వీసీ నిర్వహిస్తుండగా, నగరంలోని విడిది కార్యాలయం నుంచి పాల్గొన్న కలెక్టరు లక్ష్మీకాంతం, జిల్లా అధికారులు

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల రెండో తేదీ నుంచి అయిదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్న క్రమంలో వీటికి సంబంధించిన ఏర్పాట్లు, తదితరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెలగపూడి నుంచి సోమవారం దూరదృశ్య, శ్రవణ సదస్సు (వీసీ) నిర్వహించగా నగరంలోని విడిది కార్యాలయం నుంచి కలెక్టరు బి.లక్ష్మీకాంతం, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాలో జన్మభూమి కార్యక్రమ ఏర్పాట్లు, ప్రణాళికను సీఎంకు కలెక్టరు లక్ష్మీకాంతం వివరించారు. జిల్లాలో రూ. 1300 కోట్ల విలువల గల ఉపకరణాలు, ఉపకార వేతనాలు, బ్యాంకు అనుసంధాన రుణాలను అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టరు వివరించారు. చంద్రన్న బీమా చెల్లింపుల కింద 6,738 మందికి రూ. 47 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ. 900 కోట్ల బ్యాంకు అనుసంధాన రుణాలు, వడ్డీలేని రుణాల కింద 61,838 మందికి రూ. 80 కోట్లు, 1,27,946 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల కింద రూ. 15 కోట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాపు కార్పొరేషను, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంస్థల కింద 21,712 యూనిట్లకు రూ. 228 కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. ఈనెల 11 వ తేదీన నిర్వహించే మెగా గ్రౌండింగు మేళాలో అసెట్లు అందించేలా కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

ఏడు అంశాల్లో కృష్ణా ప్రథమం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో, ఈ ఆర్థిక సంవత్సరంలో ఏడు అంశాల్లో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో ఉన్నట్టు ఓ ప్రకటనలో కలెక్టరు తెలిపారు. ముఖ్యంగా పంటకుంటలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, చెత్త నుంచి సంపద తయారీ, సీసీ రహదారులు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, రహదారుల పక్కన మొక్కల పెంపకం వంటి అంశాల్లో పైచేయిగా నిలిచినట్టు పేర్కొన్నారు.

కలెక్టరును సత్కరించిన గ్రామ కార్యదర్శులు



కలెక్టరును సత్కరిస్తున్న జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘ నాయకులు

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకుంటూ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలుస్తూ, సీఎం చంద్రబాబుచే ప్రశంసలు పొందిన క్రమంలో, కలెక్టరు బి.లక్ష్మీకాంతంను పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం నాయకులు విడిది కార్యాలయంలో సోమవారం సత్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు, నాయకులు బీఎస్ఆర్ ఆంజనేయులు, వీరబాబు, బొమ్మసాని, బసవలింగేశ్వరరావు, రాధాకృష్ణ, నరసమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ హోంల అధ్యక్షుడిగా శ్రీనివాసాచార్య



శ్రీనివాసాచార్యను అభినందిస్తున్న వైద్యులు

మాచవరం(భాస్కరపురం,)న్యూస్‌టుడే: జిల్లా నర్సింగ్ హోంల సంఘ అధ్యక్షుడిగా మచిలీపట్నానికి చెందిన వైద్యుడు డా.బృందావనం శ్రీనివాసాచార్య నియమితులయ్యారు. పట్టణ పరిధిలోని మాచవరంలోగల మెడికల్‌హాల్‌లో జిల్లా నర్సింగ్‌హోంల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా శ్రీనివాసాచార్యను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. 500 మందికి పైగా సభ్యులు కలిగిన సంఘ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శ్రీనివాసాచార్య తెలిపారు. బందరు డివిజన్ ఉపాధ్యక్షుడిగా డా.యోగలింగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా డా.వైబాలసుబ్రహ్మణ్యం తదితరులు కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు నూతనంగా నియమితులైన వారిని సత్కరించారు.

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై పాతమెట్ల మార్గంలో మంగళవారం మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు మహిళలకు రాహుకేతు పూజ నిర్వహిస్తారు. నిమ్మకాయ దొప్పల్లో ఆవునెయ్యితో దీపారాధన చేసి ఈ పూజ చేస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 4గంటల నుంచి 5గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ జరుగుతుంది. స్థలాభావం కారణంగా రూ. 5,116టిక్కెట్టు రుసుము చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.


★ మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, సహస్ర నామార్చన, అష్టోత్తర పూజలు జరుగుతాయి. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు సౌభాగ్యప్రదాయని పూజ జరుగుతుంది. మల్లికార్జున మహామండపంలోని ప్రసాదాల కౌంటర్లలో వేకువ జామున 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు లడ్డు,పులిహోర, భవానీ ప్రసాదం విక్రయాలు జరుగుతాయి.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	8:05గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)



పుస్తకాలు లేకుంటే భాష, చరిత్ర లేవు..

భాష, చరిత్రను కాపాడుకునే కార్యక్రమం ఈ పుస్తక మహోత్సవం. మన సంస్కృతి, భాష, చరిత్ర ఏది నిలబడాలన్నా.. పుస్తకం ప్రధానం. ఏడాది మొదటి రోజు నుంచి ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయం. పుస్తక చైతన్యానికి కేంద్రం విజయవాడ. కవులు, కళాకారులకు పుట్టినిల్లు ఈ ప్రాంతం. మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. వాటిని అలాగే మన తర్వాత తరాలు, పిల్లలకు అందించాలి. మన గొప్ప తెలుగు చరిత్రను కాపాడుకోవాలంటే పుస్తకాలు చాలా అవసరం. పుస్తకాలు లేకుంటే.. మనకు చరిత్రే లేదు. విజయవాడ పుస్తక మహోత్సవాన్ని గత రెండున్నర దశాబ్దాలుగా ఉద్యమ స్ఫూర్తితో చేస్తూ వస్తున్నారు. పుస్తకాన్ని ప్రోత్సహించాలంటే.. ఇలాంటివి మరిన్ని చేయాలనే.. రాష్ట్ర వ్యాప్తం చేశాం. ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో వీబీఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం. భాషను సైతం కాపాడుకోవాల్సిన అవసరం ప్రస్తుతం ఉంది. అది పుస్తకాల ద్వారానే సాధ్యం.

– ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

పుస్తకాలు మంచి స్నేహితులు..



పుస్తకాలు మన స్నేహితులు. మంచి పుస్తకాలు మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి. మంచి మిత్రులు ఉంటే మంచిగా వెళ్తాం. చెడు స్నేహితులుంటే చెడుగా పోతాం. అందుకే మంచి పుస్తకాలను ఎంచుకోవాలి. మనం బాధల్లో ఉన్నప్పుడు, కుంగిపోయినప్పుడు, నష్టపోయినప్పుడు, కష్టాల్లో ఉన్నప్పుడు మంచి పుస్తకం చదివితే.. మంచి దారి చూపిస్తాయి. ఒక పుస్తకాన్ని చదవడమంటే కొత్త ప్రపంచాన్ని చూడడం లాంటిదే. ఎంతో విజ్ఞానం వచ్చి మనకున్న అజ్ఞానం పుస్తకాల ద్వారా తొలగిపోతోంది. అది సమాజానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పుస్తక పఠనం అనేది చాలా ప్రధానం. అందుకే భవిష్యత్తు తరాలైన మన పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయాలి. సమాజంలో ఎంత బాగా చదువుకుని విజ్ఞానం సంపాదిస్తే అంత విలువ ఉంటుంది. అవంతం అక్షరం నాస్తి.. అంటే అక్షరాలన్నీ మంత్రాలే.. వాటిని సాధన చేసే ప్రయత్నశీలురు కావాలి. అందుకే పుస్తకాలు పట్టం కట్టేలా జరుగుతున్న విజయవాడ పుస్తక మహోత్సవానికి మరింత విలువను పెంచాలనే నేను స్వయంగా వచ్చి ప్రారంభించడం జరిగింది. ఈ యజ్ఞం ఇలా నిరంతంర కొనసాగాల్సిన అవసరం ఉంది. పుస్తకాలపై నాకున్న ప్రేమతోనే మా సొంతూరిలో మా ఇంటిని ప్రస్తుతం గ్రంథాలయంగా మార్చి అందరికీ అందుబాటులో ఉంచాను. మా అమ్మ అంటే నాకు చాలా ఇష్టం. నేను ఏడాదిన్నర వయసులో ఉండగానే ఆమె స్వర్గస్తులయ్యారు. అందుకే.. నా తల్లిదండ్రుల పేరుతో గ్రంథాలయాన్ని సొంతూరిలో ఏర్పాటు చేశాను. అది ఎంతకాలమైనా కొనసాగించాలని పిల్లలకు సైతం చెప్పాను.

– ఎం.వెంకయ్యనాయుడు, భారత ఉపరాష్ట్రపతి

పుస్తక మహోత్సవంలో నేటి కార్యక్రమాలు

- **సి.వి.సాహిత్య వేదిక:** మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.45 వరకు 'తెలుగు భాష - వికాసం' అంశంపై ప్రసంగ సదస్సు. శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ కీలకోపన్యాసం చేయనున్నారు. గౌరవ అతిథిగా సామల రమేష్‌బాబు పాల్గొంటారు.
- సాయంత్రం గం.6 నుంచి 7 వరకు సి.వి. సాహిత్య సమీక్ష. కొత్తపల్లి రవిబాబు, ఎన్.అంజయ్య ప్రధాన వక్తలు
- రాత్రి గం.8 నుంచి 9 వరకు ఉపాధి అవకాశాలు అనే అంశంపై సదస్సు
- అబ్దుల్ కలామ్ ప్రతిభ వేదికపై: ఎల్.కె.జి నుంచి 6వ తరగతి విద్యార్థులకు కవితా పఠన పోటీలు.

పుస్తక మహోత్సవం

విజ్ఞాన దీపోత్సవం

ప్రదర్శనలో రాయితీల జోరు

విజయవాడ పుస్తక మహోత్సవంలో పాల్గొనే ప్రతి స్టాల్ నిర్వాహకుడూ ఖచ్చితంగా పది శాతం రాయితీని ఇస్తారు. దానితో పాటూ కొందరు ప్రత్యేక రాయితీలను సైతం ప్రకటిస్తున్నారు. ఇది కాకుండా పాత పుస్తకాలను తక్కువ ధరకు అందించే స్టాల్స్ సైతం ఏర్పాటయ్యాయి. 92 పీకాక్ క్లాసిక్స్ 30 శాతం రాయితీని ఇస్తున్నారు. మరికొన్ని స్టాళ్లలో నాలుగైదు పుస్తకాలను ప్యాకేజీగా అందిస్తున్నారు. సాహిత్యం, కథలు, కవితలు, ఆధ్యాత్మికం, సాంకేతికం, ఇంజినీరింగ్, ప్రభుత్వ రంగ సంస్థల ముద్రణలు, మానసికశాస్త్రం, వైద్యం, ఆర్ట్స్, విప్లవం, వ్యవసాయ సంబంధమైన పుస్తకాలు, పాఠ్య ప్రణాళికలకు సంబంధించిన తెలుగు అకాడమీ సహా అన్ని రకాల పుస్తకాలూ అందుబాటులో ఉన్నాయి. తెలుగు ప్రచురణల స్టాళ్లకు రూ.9 వేలు, ఆంగ్ల ప్రచురణలకు రూ.18వేలను ఈ 11 రోజుల ప్రదర్శనలో అద్దెగా వీబీఎఫ్ నిర్వాహకులు నిర్ణయించారు. వీటిపై పన్ను అదనం. కేవలం పుస్తకాల స్టాళ్లే కాకుండా.. సీడీలు, చిన్నపిల్లలకు సంబంధించిన సామగ్రిని విక్రయించే వారికీ కొందరికి స్టాళ్లను కేటాయించారు.

జనవరి 1

జనవరి ఒకటో తేదీ.. కొత్త సంవత్సర వేడుకలతోపాటు బెజవాడలో పుస్తకం సంబరం ఆరంభమైంది.. విజయవాడ నగరం కాస్తా పుస్తకవాడగా మారింది.. విజయవాడ పుస్తక మహోత్సవం (వీబీఎఫ్) ఘనంగా ఆరంభమైంది. ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి 29వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని సోమవారం ఉదయం ప్రారంభించారు. గత ఏడాది కంటే విభిన్నంగా.. సరికొత్తగా విజయవాడలోని స్వరాజ్యమైదానంలో పుస్తక మహోత్సవం కోసం వీబీఎఫ్ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మైదానంలో 300 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈనెల 11 వరకూ రోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ పుస్తక మహోత్సవం కొనసాగుతుంది. గత ఏడాది నుంచి నవ్యాంధ్ర పుస్తక సంబరాలు పేరిట ఈ వేడుకను రాష్ట్ర వ్యాప్తం చేశారు. విజయవాడలో ఇలా గత రెండున్నర దశాబ్దాలుగా పుస్తక మహోత్సవాన్ని నిర్వహించడం సాధారణ విషయం కాదని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పుస్తక మహోత్సవ సంఘం ప్రస్తుత అధ్యక్షులు ఎస్.వెంకటనారాయణను ఈ సందర్భంగా సత్కరించారు.

- ఈనాడు, అమరావతి

ప్రారంభించిన ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి

300 స్టాళ్లలో కొలువుదీరిన లక్షల పుస్తకాలు

ఈ నెల 11 వరకూ కొనసాగనున్న మహోత్సవం

వందల మంది పుస్తక ప్రచురణ సంస్థలు, విక్రేతలు తరలివచ్చి భాగస్వాములయ్యారు. సాహిత్యం, కథలు, కవితలు, సాంకేతికం, ఆధ్యాత్మికం, విప్లవం, వ్యవసాయ అనుబంధమైన, విజ్ఞాన సంబంధమైన పుస్తకాలు లక్షల సంఖ్యలో విజయవాడకు తరలివచ్చాయి. తెలుగు, ఆంగ్ల మాధ్యమ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే అనేక ప్రముఖ ప్రచురణ సంస్థలు రాయితీలను ప్రకటించాయి. పుస్తక ప్రదర్శనలో పాల్గొనే సంస్థలన్నీ తప్పనిసరిగా పది శాతం రాయితీని ఇస్తాయి. గతంలో మాదిరిగా పుస్తక స్టాళ్ల విషయంలో అయోమయం లేకుండా ఈ ఏడాది మార్పులు చేశారు. స్వరాజ్యమైదానంలో చుట్టూ ప్రదర్శనశాలను ఏర్పాటు చేసి.. గేట్ల వద్ద అడ్డంగా గతంలో ఉన్న వాటిని ఈసారి తొలగించారు. ఒక మూల నుంచి ప్రారంభించి ఒక్కో స్టాల్‌నూ పరిశీలిస్తూ ముందుకెళితే.. మళ్లీ ప్రారంభించిన దగ్గరకు అయోమయానికి గురికాకుండా తిరిగొచ్చేలా ఏర్పాట్లు చేశారు.

మూడు దశాబ్దాలకు చేరువ..

విజయవాడ పుస్తక మహోత్సవం మరో ఏడాదిలో మూడు దశాబ్దాలను పూర్తి చేసుకుంటోంది. వీబీఎఫ్ సంఘం దృఢ సంకల్పానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. వీబీఎఫ్, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఏడాది 13 జిల్లాల్లోనూ పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేసింది. 30 వేల పుస్తకాలతో పుస్తక మహోత్సవం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ఓ గ్రంథాలయాన్ని సైతం నిర్వహిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పుస్తకాల సంఖ్యను పెంచుకుంటూ వెళుతున్నారు. ఇదో పవిత్ర కార్యంగా భావించి మూడు దశాబ్దాలుగా కొనసాగిస్తున్నట్లు వీబీఎఫ్ సంఘం ప్రతినిధులు వెల్లడించారు.





పుస్తకాన్ని చూస్తున్న సీపీఐ నేత నారాయణ

11 రోజుల పండుగలా

ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా పుస్తక మహోత్సవాన్ని 11 రోజుల వేడుకలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. జనవరి 4న పుస్తకప్రియుల పాదయాత్రను ప్రెస్‌క్లబ్ నుంచి ప్రారంభించి స్వరాజ్యమైదానం వరకూ నిర్వహిస్తారు. సాంస్కృతిక పర్యాటకశాఖామాత్యులు భూమా అఖిలప్రియ జెండా ఊపి పాదయాత్ర ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకటనారాయణ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. పుస్తకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలా పాదయాత్రను దశాబ్దాల కిందటి నుంచి నిర్వహిస్తున్నారు. పుస్తకపఠనంపై చిన్నారుల్లో ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. స్వరాజ్యమైదానంలోని పుస్తకాల పండుగ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సి.వి.సాహిత్యవేదికపై ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తారు. చర్చాగోష్ఠులు, పుస్తక ఆవిష్కరణలు నిత్యం ఇక్కడ జరుగుతాయి.

విద్యార్థుల కోసం ఓ ప్రతిభావేదిక

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి వివిధ రకాల పోటీలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా అబ్దుల్ కలాం పేరుతో ఒక వేదికను ఏర్పాటు చేశారు. ఈ అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై మంగళవారం నుంచి విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహిస్తారు. కవితాపఠనం, చిత్రాల ఆధారంగా కథ రచన, క్విజ్ పోటీలు, వక్తృత్వపోటీలు, విజువల్ క్విజ్ పోటీలు నిర్వహిస్తారు. జనవరి 7న సాయంత్రం 6 గంటలకు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసారు. 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అనే అంశంపై ఐఏఎస్ అధికారులు లక్ష్మీపార్థసారథి, అజయ్‌కుమార్, ఎ.బి.వెంకటేశ్వరరావు, ఎ.వి.రాజమౌళి, జి.శ్రీనివాస్, విజయరావు, డాక్టర్ వై.పూర్ణచంద్రరావు, సిహెచ్.కుటుంబరావు తమ అనుభవాలను వివరిస్తారు.

పిల్లలతో ఆసక్తికర సంభాషణ



ముఖ్యమంత్రికి, ఉపరాష్ట్రపతికి గులాబీలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న చిన్నారులు

పుస్తక మహోత్సవం ప్రారంభోత్సవానికి వచ్చిన ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వరాజ్యమైదానానికి రావడంతో అక్కడ ఉన్న పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ చెప్పారు. దీంతో అది తెలుగులో చెప్పమంటూ వెంకయ్యనాయుడు అనగానే.. పిల్లలంతా ఒక్కసారిగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ చెప్పారు. మాతృభాషలో చెబితే ఆనందంగా ఉంటుంది కదా.. అంటూ ఉపరాష్ట్రపతి అనడంతో పిల్లలు ఆసక్తిగా విన్నారు. తర్వాత కనిపించిన వారందరికీ తెలుగులోనే కొత్త ఏడాది శుభాకాంక్షలు చెప్పడం కనిపించింది.

రచయితగా మారడానికి ప్రేరణ



తెన్నేటి సూరి రచించిన ఛంఘీజ్‌ఖాన్ నవల నాలో ఉత్తేజాన్ని కలిగించిన తొలి పుస్తకం. నేను రచయితగా మారి, ఉత్తమ రచనలు చేయటానికి పునాది, ప్రేరణ.. అన్నీ ఈ పుస్తకమే. సూరి రచనలో సాధారణ పాఠకుడే కాదు, రచయిత కూడా ఊహించని ఎన్నో పదప్రయోగాలు ఉంటాయి. రచయితగా మారిన తర్వాత ఒక సన్నివేశాన్ని ఎలా రాయాలి? అనే సందేహం వచ్చినప్పుడల్లా సూరి రచన చదివేవాడిని.

– డాక్టర్ జి.వి.పూర్ణచందు, ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం

నేడు వైద్యుల విధుల బహిష్కరణ

గుడివాడ, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి నేషనల్ మెడికల్ కమిషన్‌ను అమల్లోకి తెచ్చేందుకు మంగళవారం పార్లమెంటులో చర్చించనున్నందుకు నిరసనగా ఐఎంఏ పరిధిలోని వైద్యశాలలు బ్లాక్‌డేను పాటిస్తున్నట్లు ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సోమూరి రాజా, డాక్టర్ రోజాలు తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్యశాలల ఓపీని నిలుపుదల చేయనున్నట్లు చెప్పారు.

కైకలూరు

సందడిగా నూతన సంవత్సర వేడుకలు


మంత్రి ఉమాతో ముదినేపల్లి తెదేపా నాయకులు


మంత్రి కామినేనిని కలిసిన ముదినేపల్లి భాజపా నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కోటి ఆశలతో నూతన సంవత్సరానికి మండలంలోని ప్రజలు ఉత్సాహంగా స్వాగతం పలికారు. బాణాసంచా పేల్చి.. కేకులు కోసి ఆటపాటలతో సరదాగా గడిపారు. విద్యార్థులు, యువత ఆటపాటలతో సందడి చేశారు. గురజ మూడు రహదారుల కూడలిలో యువకులు నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా నిర్వహించగా అర్ధరాత్రి వరకు మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగులతో ముగ్గులు వేశారు. సోమవారం అర్ధరాత్రి 12గంటలకు రహదారులపై, గ్రామప్రధాన కూడళ్లలో గ్రామస్థులు కేకులు కోసి అందరికీ పంచారు. పలువురు తెదేపా, వైకాపా, కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చర్చిల్లో రాత్రి నుంచి ప్రార్థనలు నిర్వహించారు. ఉత్సాహంగా క్రైస్తవ గీతాలు ఆలపించగా వక్తలు సువార్తలు వినిపించారు. తహసీల్దారు ఎం.సూర్యారావు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా నాయకులు ఈడుపుగంటి శ్రీనివాస్, భూపతి రవీంద్ర, రెడ్డి నాగరాజు, పరసా కనకారావులు మంత్రి ఉమాను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. భాజపా నాయకులు కోటప్రోలు కృష్ణ, కాపునాడు జిల్లా ఉపాధ్యక్షుడు బాసింశెట్టి కోటేశ్వరరావు, కిసాన్‌మోర్చా నాయకులు ముచ్చు గోవిందు, బెతూరాజాలు మంత్రి కామినేని శ్రీనివాస్, ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభకాంక్షలు తెలిపారు మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీడీవో కె.మణికుమార్, ఏవో విద్యాసాగర్, ఎస్ఐ వి..రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలతో నేతల నివాసాలు కళకళలాడాయి. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు సోమవారం నేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. వరాహపట్నంలో స్థానిక ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌కు కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, మండవల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆటపాకలోని తెదేపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయమంగళ వెంకటరమణ, తన నివాసంలో జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి నివాసంలో, కైకలూరులో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, వైకాపా నియోజకవర్గ కన్వీనరు దూలం నాగేశ్వరరావు, వైఎస్ ఎంపీ ఎంఏ.రహీం నివాసాల్లో కొత్త సంవత్సర వేడుకల్లో కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా జడ్జి వై.లక్ష్మణరావును స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి దంపతులు మచిలీపట్నంలోని ఆయన నివాసంలో కలిశారు. స్థానిక పోలీసులు సీఐ, డీఎస్పీ, ఎస్పీని కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

చర్చిల్లో ప్రార్థనలు...

నూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవులు ఆదివారం రాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిలతోపాటు పలు దేవాలయాలు, మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి.


జిల్లా జడ్జిని కలిసి శుభాకాంక్షలు చెబుతున్న కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి దంపతులు


వైకాపా కన్వీనరు దూలం నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు


జయమంగళ వెంకటరమణకు శుభాకాంక్షలు చెబుతున్న తెలుగు యువత నాయకులు


ఆకట్టుకున్న రంగవల్లి


ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కైకలూరు తెదేపా నాయకులు

ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు

కైకలూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కైకలూరుకు చెందిన తెదేపా నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్ఠతకు, జన్మభూమి గ్రామ సభలు పక్కాగా నిర్వహించేందుకు కృషి చేయాలని సీఎం సూచించినట్లు వారు చెప్పారు. నాయకులు పోలవరపు లక్ష్మీరాణి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు వీరాబత్తిన సుధా, కైకలూరు ఎంపీటీసీ సభ్యుడు పైడిమర్రి రాధాకృష్ణ పాల్గొన్నారు.

గ్రామీణ సంప్రదాయాలు చాలా విలువైనవి

గంగిరెద్దుల విన్యాసం తిలకించిన కామినేని


మనుమడు, మనుమరాలితో కలిసి గంగిరెద్దుల విన్యాసాలను తిలకిస్తున్న మంత్రి కామినేని

వరాహపట్నం (కైకలూరు), న్యూస్‌టుడే: తెలుగువారి సంప్రదాయాలు చాలా విలువైనవని స్థానిక ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. వరాహపట్నంలోని ఆయన నివాసం వద్ద సోమవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలను కుటుంబ సభ్యులతో కలిసి తిలకించారు. సతీమణి మనోరమ, కుమారుడు విజయగోపాల్ తిలక్, కోడలు, వారి కుమార్తె తారరాజేశ్వరి, కుమారుడు రణవ్‌విష్ణుతో కలిసి విన్యాసాలు వీక్షించారు. నేటి తరం వారికి మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'విశ్వబ్రాహ్మణ సంఘం సేవలు అభినందనీయం'


పలు ఆలయాల ఛైర్మన్లతో కమిటీ సభ్యులు

కైకలూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం వద్ద సోమవారం సంఘ సమావేశం నిర్వహించారు. సంఘంలోని పేదలకు బియ్యం, దుస్తులు, ఇతర వస్తువులను అందజేశారు. స్థానిక శ్రీశ్యామలాంబ అమ్మవారు, శ్రీరామలింగేశ్వరస్వామి, శ్రీవేంకటేశ్వరస్వామి, కోరుకొల్లు శ్రీసోమేశ్వరస్వామి ఆలయ కమిటీల ఛైర్మన్లు జంపన రామలింగరాజు, కేకే బాబు, అడవి కృష్ణమోహన్, అంకెం బసవయ్యను ఘనంగా సన్మానించారు. సంఘ అధ్యక్షుడు తుపాకుల సోమాచారి, కార్యదర్శి పొట్లూరి భాస్కరరావు, దేవరపల్లి శర్మ, ప్రసాద్, యానాల బసవయ్య, సుబ్బారావు, కాళీదాసు, సంఘ యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో బయోమెట్రిక్ ఏర్పాటు


మార్కెట్ యార్డులో బయోమెట్రిక్ హాజరును ప్రారంభిస్తున్న ఛైర్మన్ శివకృష్ణ

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ హాజరు విధానం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని మార్కెట్ కమిటీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలోని కార్యాలయంలో సోమవారం ఆయన బయోమెట్రిక్ హాజరును ప్రారంభించారు. కైకలూరు మార్కెట్ యార్డు పరిధిలో పని చేసే సిబ్బంది ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి హాజరు నమోదు చేశారు. ఉద్యోగులు తప్పనిసరిగా సమయానికి విధులకు వచ్చి హాజరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఛైర్మన్‌కు ఉద్యోగులు, పలువురు నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు చెప్పి, పుష్పగుచ్ఛాలు ఇచ్చారు.

కైకలూరు

ఆలయ నిర్మాణానికి పవన్ అభిమానుల వితరణ

తాడినాడ (కలిదిండి), న్యూస్‌టుడే: తాడినాడలో నిర్మాణదశలో ఉన్న ఆంజనేయ స్వామివారి దేవస్థానానికి ఇసుక నిమిత్తం పవన్ కల్యాణ్ అభిమాన సంఘం నాయకులు సోమవారం రూ.20 వేలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పవన్ క్షేమాన్ని ఆకాంక్షిస్తూ సంఘం నాయకులు కాళ్లపాలెం బుజ్జి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



సామాజిక అంశాలకే పెద్దపీట

నేటి నుంచి ఐదోవిడత గ్రామసభలు

కైకలూరు - న్యూస్‌టుడే: పాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చే జన్మభూమి కార్యక్రమం ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీవరకు గ్రామాలవారీగా నిర్వహించనున్నారు. అయిదోవిడత నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ఈసారి ప్రభుత్వ లక్ష్యం ప్రధానంగా గ్రామ, కుటుంబ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల హామీలను పూర్తిస్థాయిలో అమలు జరిగేలా చూడడం.. వీటిలో కుటుంబ వికాసానికి సంబంధించి 15 హామీలు, సామాజిక వికాసానికి 10 హామీలు ఇవ్వనున్నారు.

సామాజిక వికాసం

గ్రామాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సంపూర్ణ విధానాన్ని రూపొందించింది. వీటిలో నాణ్యమైన విద్య, ఆరోగ్య భద్రత, వ్యవసాయం, సేవారంగం, విద్యుత్తు, పరిశ్రమలు, రహదార్లు, మౌలిక సదుపాయాలు, సమాచార, సాంకేతిక అభివృద్ధి వంటి పది అంశాలపై అభివృద్ధి సాధించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు.

కుటుంబ వికాసం

రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ వికాసం అనే పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సాంఘిక, ఆర్థిక భద్రత కల్పించే విధానాన్ని ఈ అంశంలో చేర్చారు. వీటిలో సాంఘిక భద్రత, పోషకాహార, బీమా, విద్యుత్తు, ఆరోగ్య, దీపం పథకం, తాగునీరు, నివాసం, పరిశుభ్రత, విద్య, పశుగ్రాసం, ఉద్యోగ, ఫైబర్‌నెట్, వ్యక్తిగత, జీవనోపాధుల ద్వారా ఆదాయ భద్రత కల్పించడం తదితర అంశాలను అజెండాలో చేర్చారు.


2017లో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో మంత్రి కామినేని శ్రీనివాస్, ఎంపీ మాగంటి బాబు తదితరులు

జన్మభూమిలోని కార్యక్రమాలు : గ్రామ సభల్లో మండల స్థాయి అధికారులు పాల్గొని వికాస కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తారు. వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాల పట్టాలు అందజేస్తారు. మూడేళ్లలో సాధించిన గ్రామ ప్రగతిపై చర్చిస్తారు. ఏఏ శాఖలు ఎంత కేటాయించాయి? చేసిన అభివృద్ధి పనులను వివరిస్తారు. వచ్చే రెండేళ్లలో సాధించాల్సిన ప్రగతి గురించి చర్చిస్తారు. వీటిపై గ్రామ కార్యదర్శి ప్రతి రోజు జన్మభూమి కమిటీ సభ్యులు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, సాధికారమిత్రలు, ఎన్ఆర్‌పీలు, పంచాయతీ సర్పంచులు, ఇతర సభ్యులు, గ్రామ స్థాయిలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో కలసి చర్చించాల్సి ఉంటుంది. సభకు ముందుగా సభ్యులు కలిసి గ్రామంలో పాదయాత్ర చేసి సమస్యలను గుర్తిస్తారు. మధ్యాహ్నం ప్రతి రోజు ముఖ్యమంత్రి సందేశం ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు చూసేలా ఏర్పాట్లు చేస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్, గ్రామస్థాయిలో పోటీలు జరుగుతాయి. ముగ్గుల పోటీలు, వివిధ క్రీడల పోటీలు నిర్వహిస్తారు. విజేతలకు మధ్యాహ్నం బహుమతులు అందజేస్తారు.

చర్చించాల్సిన అంశాలు : జన్మభూమి సభల్లో 2వ తేదీన సంక్షేమ పథకాలు, 3న ఆరోగ్య ప్రణాళికలు, 4న స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఓడిఎఫ్ కార్యచరణ, 5న విద్యాప్రణాళిక, 6న గ్రామ నిర్మాణం, 7న సహజవనరులు, నీటి ప్రణాళికలు, 8న ప్రాథమిక రంగాలు, వ్యవసాయం, పూలతోటలు, జంతు సంరక్షణ, చేపల పెంపకం, 9న విజన్ 2020, 2029, 2050, 10న గ్రామంలోని ప్రతి ఇంటికి నెలకు రూ. 10వేల ఆదాయం వచ్చేలా కార్యచరణ చేయడం, 11న ఆహ్లాదాన్ని పెంచే సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు, చివరిగా బహుమతుల ప్రదానం చేస్తారు.

సుబ్రహ్మణేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు

సింగరాయపాలెం (ముదినేపల్లి), న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటరులో వేంచేసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. కొత్త సంవత్సరం మొదటి రోజు కావటంతో స్వామివారి దర్శనానికి భక్తులు క్యూకట్టారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని పుట్టలో పాలుపోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ఛైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, పాలకవర్గం సభ్యులు కేకు కోసి నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. ఇందులో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


పుట్టలో పాలుపోస్తున్న భక్తులు

ఏపీటీఎఫ్ దైనందిని ఆవిష్కరణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి ఏపీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ సీఎల్ వెంకట్రావులు పాల్గొని ఏపీటీఎఫ్ సంఘం దైనందిని, కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ పాఠశాలలన పటిష్ఠపరిచేందుకు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలతో పాటు సామాజిక బాధ్యతగా ఏపీటీఎఫ్ వ్యవహరిస్తుందన్నారు. గతంలో ఏపీటీఎఫ్ ఇచ్చిన సీపీఎస్ రద్దు వినతిపత్రాన్ని డిల్లీ తీసుకువెళ్లి అందించానని, తనవంతుగా ఉపాధ్యాయులకు ఎప్పుడు తాను అండగా నిలుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు బేతాళ రాజేంద్రప్రసాద్, దాసరి ప్రకాశ్, నాగమల్లేశ్వరరావు, హరికృష్ణ, జాన్సన్ బాబు, శ్రీహరి, రెడ్డి శ్రీనివాస్, సీవీఎల్. నరసింహారావు, నాగాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపీ

ఘనంగా కల్పతరువు దినోత్సవం

అనాథ బాలలకు బూట్లు పంపిణీ

కైకలూరు, న్యూస్‌టుడే: శ్రీరామకృష్ణ ప్రభువు కోరిన కోర్కెలను తీర్చే కల్పతరువు అని సమితి అధ్యక్షుడు చెరుకువాడ శివరామరాజు తెలిపారు. స్థానిక ఎన్జీవోల కాలనీలో సోమవారం కల్పతరువు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి విష్ణు సహస్రపూజ చేశారు. రామకృష్ణ యోగాలయానికి చెందిన కోట ఉమామహేశ్వరరావు, రమేష్ ఆర్థిక సాయంతో 17 మంది ఎయిమ్స్ ఫర్ ఛత్రాలయం చిన్నారులకు బూట్లు, స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. సేవ ద్వారా ముక్తిని పొందవచ్చని రామకృష్ణ పరమహంస సూచించారని రుద్రపాక శర్మ తెలిపారు. సమితి సభ్యులు అనాధ బాలల ఆశ్రమ నిర్వహకుడు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పైడిమర్రి మల్యాద్రి ఆధ్వర్యంలో ఎయిమ్స్ ఫర్ చత్రాలయం ఆశ్రమంలో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అడవి కృష్ణమోహన్, తెదేపా జిల్లా నాయకుడు సయ్యపురాజు గుర్రాజు పాల్గొని చిన్నారులకు తినుబండారాలు, ఇతర వస్తువులను అందజేశారు.


శ్రీరామకృష్ణ సేవా సమితిలో జరిగిన కార్యక్రమంలో అనాథ బాలలు

జన్మభూమిపై అవగాహన కార్యక్రమం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామ సభల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో కె. మణికుమార్ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీలో సోమవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జన్మభూమి నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో నిర్వహించే గ్రామసభల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాల్గొని గీతాలు ఆలపించటం, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తప్పనిసరిగా విద్యార్థులకు పలు రకాల ఆటలపోటీలు నిర్వహించి, అందులో విజేతల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. అనంతరం ఎమ్మీవో బి.శ్రీనివాసు కేకు కోయగా యూటీఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్టీయు సంఘాల నాయకులు ఎంపీడీవో కె.మణికుమార్, ఎంపీపీ పోసిన కుమారి దైనందిని ఆవిష్కరించారు. ఇందులో ఆయాసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు


ఎంపీడీవోకు డైరీ అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

నేడు జన్మభూమికి మంత్రి కామినేని

కైకలూరు, న్యూస్‌టుడే: జన్మభూమి - మావూరులో తొలిరోజు గ్రామసభల్లో ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ పాల్గొంటారని ఎంపీడీవో ఆర్. దివాకర్ తెలిపారు. మండలంలోని ఉదయం 9 నుంచి 12 గంటల వరకు వేమవరప్పాడు పంచాయతీ కార్యాలయంలో జరిగే సభకు, అనంతరం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తామరకొల్లు పంచాయతీ కార్యాలయంలో జరిగే సభకు ఆయన హాజరవుతారని చెప్పారు. నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక పాల్గొనాలని కోరారు.

అక్కా.. చెల్లి.. ఓ అందమైన రంగవల్లి..!



నూతన సంవత్సరం పురస్కరించుకొని కలిదిండిలోని పేటకలిదిండి రామాలయం వద్ద అక్కాచెల్లెళ్లు నృత్య కళాకారిణులు సమ్మెట రేవతి, రోషిత వేసిన రంగవల్లి చూపరులను ఆకట్టుకుంది. మహాశివుడు శంఖం ఊదుతున్నట్లుగా ఉన్న ఈ చిత్రం ఆకర్షణీయంగా ఉంది. ఏటా కొత్త సంవత్సరం రోజున ఏదైనా ఒక దేవుని చిత్రాన్ని ముగ్గుగా వేస్తున్నట్లు రేవతి, రోషిత తెలిపారు. పదేళ్ల నుంచి ఈ విధంగా వేస్తున్నట్లు చెప్పారు.

- కలిదిండి, న్యూస్‌టుడే

పెడన

సహాయ ఫౌండేషన్ వితరణ

పెడన, న్యూస్‌టుడే: పెడనకు చెందిన సహాయ ఫౌండేషన్ స్థానిక వీరభద్రపురానికి చెందిన వీరమధుసూదనరావుకు మందుల కోసం వితరణ చేసింది. ఇటీవల శస్త్రచికిత్స జరగ్గా, మందులకు ఆర్థిక పరిస్థితి లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకొన్న ఫౌండేషన్ సభ్యులు సోమవారం ఆయన ఇంటికి వెళ్లి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు ఉస్మాన్‌బాషా కార్యదర్శి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వ్యక్తిత్వ వికాస సదస్సు

పెడన, న్యూస్‌టుడే: యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక బ్రహ్మపురం దేవాంగ కల్యాణ మండపంలో వ్యక్తిత్వ వికాస సదస్సు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఫరూక్ షుబ్లీ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడి విజయం సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై వ్యక్తిత్వ వికాస నిపుణుడు సిరాజ్ యూర్ రెహ్మాన్ అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు హాజరుకావాలని కోరారు.


మండల కార్యాలయంలో కేకు కోస్తున్న ఎంపీపీ అచ్యుతరావు...


వేడుకలో కుమార్తెలతో కలిసి మున్సిపల్ ఛైర్మన్ ఆనందప్రసాద్...


పెడనలో వైకాపా నియోజకవర్గ కార్యాలయంలో...

అంబరాన్నంటిన కొత్త సంవత్సర సంబరాలు

ఎమ్మెల్యే ఇంట అభిమానుల కోలాహలం ★ వివిధ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు

పెడన, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. వివిధ సంఘాలు, వర్తక, వాణిజ్య సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు వేడుకల్లో పాల్గొన్నాయి. బంటుమిల్లి మండలం నాగేశ్వరరావుపేటలోని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు నివాసానికి అభిమానులు తరలివెళ్లడంతో అక్కడ కోలాహలం నెలకొంది. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల నడుమ ఎమ్మెల్యే, ఆయన కుమారుడు కృష్ణప్రసాద్‌లు కేక్ కోసి పంచారు. నియోజకవర్గ కేంద్రం పెడనలో మున్సిపల్ ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్ నివాసానికి మున్సిపల్ కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవీ సుబ్బారావు, వివిధ విభాగాల ఉద్యోగులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఛైర్మన్ తన కుమార్తెల సమక్షంలో కేకోసి పంచారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో పార్టీ కన్వీనర్ ఉప్పాల రాంప్రసాద్, ఉప్పాల రమేష్ తదితరులు నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేట్ కోసి సంబరాలు జరిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, వర్తక, వాణిజ్య మండలి ఆధ్వర్యంలో స్థానిక వాసవీ ప్రార్థన మందిరంలో సోమవారం రాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. తెదేపా రాష్ట్ర కార్యదర్శి, కౌన్సిల్లో ప్రతిపక్ష నేత బొడ్డు వేణుగోపాలరావు నివాసానికి పలువురు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మచిలీపట్నంలోని తెదేపా రాష్ట్ర నేత బూరగడ్డ వేదవ్యాస్ నివాసానికి పెడనకు చెందిన పలువురు పార్టీనేతలు, అభిమానులు తరలివెళ్లి శుభాకాంక్షలు చెప్పారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్దుల్ ఖయ్యూం తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

అర్ధరాత్రి అపశృతి

ఆదివారం రాత్రి అతివేగం కారణంగా ఒక బైక్ అదుపు తప్పి ఇంటి ఎదుట ముగ్గులు వేస్తున్న ఒక మహిళపైకి దూసుకువెళ్లిన సంఘటన స్థానిక మఠం వీధిలోని విఘ్నేశ్వర ఆలయం వద్ద చోటుచేసుకొంది. బైక్‌పై ఉన్న ముగ్గురు యువకులతోపాటు మహిళకు గాయాలుకాగా ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు.

శాసనసభ్యుడు కాగిత నివాసంలో...

బంటుమిల్లి: నూతన సంవత్సర వేడుకలు సోమవారం శాసనసభ్యుడు కాగిత వెంకట్రావు నివాసంలో నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి కాగితకు నూతనవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు తెచ్చిన కేకును కోసి అభిమానులకు పంచారు. పలువురు అధికారులు, ఉద్యోగులు కాగితకు శుభాకాంక్షలు తెలిపారు.


బంటుమిల్లిలో కేకు కోస్తున్న శాసనసభ్యుడు కాగిత వెంకట్రావు

గూడూరు, న్యూస్‌టుడే: ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి, సర్పంచులు బొల్లా అంకాలరావు, పుప్పాల సురేష్, ఎంపీటీసీ సభ్యులు దారపురెడ్డి సత్యనారాయణ, పిచ్చుక విజయకుమార్ తదితరులు ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు సమక్షంలో కేకు కోశారు. ఎంపీడీవో పి.పద్మతోపాటు వివిధశాఖ అధికారులు పాల్గొన్నారు.


మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు మొక్కతో శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యదర్శి


తెదేపా రాష్ట్ర కార్యదర్శికి అభినందనలు తెలుపుతున్న దృశ్యం


వేదవ్యాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖయ్యూం

మండల ప్రత్యేక అధికారిణిగా నాగమణి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లి మండల ప్రత్యేక అధికారిణిగా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగమణి నియమితులయ్యారు. ఇప్పటి వరకు మండల ప్రత్యేక అధికారిగా వ్యవహరించిన జిల్లా వయోజనవిద్య ప్రాజెక్టు డైరెక్టర్ సలీంను మోపిదేవి ప్రత్యేక అధికారిగా నియమించారు. నాగమణి గతంలో బంటుమిల్లి వ్యవసాయ శాఖ ఏడీఏగా పనిచేశారు. అప్పటి నుంచి ఆమె బంటుమిల్లిలోనే ఉంటున్నారు. డీడీగా పదోన్నతి పొందినప్పటికీ బంటుమిల్లి నుంచి మచిలీపట్నం విధులకు హాజరవుతున్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల అందజేత


క్రీడా దుస్తులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు, దాతలు

మల్లపరాజుగూడెం (బంటుమిల్లి), న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం క్రీడా దుస్తులు అందజేశారు. గ్రామానికి చెందిన నీటి సంఘ అధ్యక్షుడు దూసనపూడి సుబ్బయ్య కుమారుడు దూసనపూడి నాగేశ్వరరావు సొంత నిధులు రూ.10 వేలు వెచ్చించి క్రీడా దుస్తులు సమకూర్చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. విద్యార్థులను ప్రోత్సహించిన సుబ్బయ్య, నాగేశ్వరరావుకు ప్రధానోపాధ్యాయుడు ఎల్‌కేవీవీ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. వ్యాయామోపాధ్యాయుడు నాలి రవిబాబు, ఉపాధ్యాయులు రామచంద్రరావు, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ దైనందిని ఆవిష్కరణ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: యూటీఎఫ్ బంటుమిల్లి శాఖ సోమవారం దైనందిని, గోడపత్రికను ఆవిష్కరించింది. ఎమ్మార్సీ భవనంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా కార్యదర్శి షౌకత్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షుడు కె.జె. మల్లేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శులు రాజశేఖరరావు, పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శులు విశ్వనాథం, కమలాకర ప్రసాద్, సూర్యనారాయణ, టీచర్ల సహకార సంఘ మాజీ అధ్యక్షుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండల యూటీఎఫ్ పక్షాన అధ్యక్ష, కార్యదర్శులు హరి, రవి నేతృత్వంలో పెడన ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, పెడన మున్సిపల్ ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్, ఈవోపీఆర్డీ హరినాథ్, ఎమ్మీవో బవిరి శంకరనాథ్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘ కాలమానిని, దైనందినిని వారికి అందజేశారు. యూటీఎఫ్ సంఘ ప్రతినిదులు కె.సత్యనారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఈసా, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారు కూరగాయల ధరలు (నిన్నటివి)



కిలో రూ.ల్లో... వంగ 20, బెండ 24, దొండ 14, టమాట 10, సొర 10, 08, దోస 20, బంగాళదుంప 13, పచ్చిమిర్చి 20, బీర 26, బీట్‌రూట్ 24, బీన్స్ 34, అలసందలు 25, చిలకడదుంప 22, క్యాబేజీ 13, అరటికాయ 5, 6, మునగ 10, 08, చామ 33, కాకర 21, కంద 26, కీరదోస 16, క్యాప్సికం 44, ఉల్లిపాయలు 38, క్యారెట్ 42, కొత్తిమీర 07, 03, గోరుచిక్కుడు 22. ★ మంగళవారం ఉదయం 7 గంటల వరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్ ఫోన్ నంబరు 220100కు చేసి సంప్రదించవచ్చు.

క్రీస్తు ఆలయాల్లో ప్రార్థనలు


ప్రసంగిస్తున్న ఫాదర్ ఉదయ కుమార్


ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి శాంతి ప్రదర్శనలు, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం ఉదయం ప్రార్థనల అనంతరం అన్నసమారాధనలు చేశారు. బంటుమిల్లిలోని హోసన్నా ప్రార్థన మందిరం పాస్టర్ శామ్యూల్‌రాజు ఆధ్వర్యంలో విశ్వాసులు తెల్ల దుస్తులు ధరించి శాంతియాత్ర నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ ఫ్రాంచీస్, ములపర్రు ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ ఉదయకుమార్, బంటుమిల్లి సీఎస్ఐ చర్చిలో ఛైర్మన్ బండి ప్రభాకరరావు, హోసన్నా చర్చిలో పాస్టర్ శామ్యూల్‌రాజు, బేతేలు చర్చిలో పాస్టర్ సుధాకర్, జానకిరామపురంలోని పేతుయేలు చర్చిలో పాస్టర్ ప్రసాదరావు, షాలేము చర్చిలో జాషువా, పెంతికోస్తు చర్చిలో విక్టర్, ఎల్‌ఈఎఫ్ చర్చిలో పాస్టర్ సత్యనారాయణల ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి.

కృత్తివెన్ను: కృత్తివెన్ను ఇమ్మానియేల్స్ చర్చి, సీతనపల్లి ఆర్‌సీఎం, సీఎస్ఐ, గుడిదిబ్బ మన్నా చర్చితో పాటు, మాట్లంలోని హెర్మోన్ లివింగ్ వాటర్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ పి.విల్సన్ ఆధ్వర్యంలో బ్రదర్ యాకోబు, పలువురి సమక్షంలో కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, క్రీస్తు నాటికలు ఆకట్టుకొన్నాయి. సీతనపల్లిలో పాస్టర్ యహోషువా ఆధ్వర్యంలో కేకు కోశారు. చింతల డానియేలు కుటుంబ సభ్యులు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కృత్తివెన్ను ఇమ్మానియేల్స్ చర్చి, గుడిదిబ్బ మన్నా చర్చిలో రెవరెండ్, ఫాదర్ బి.వి.డానియేల్‌రాజు, ప్రభుదాసు ఆధ్వర్యంలో సంఘస్థులకు చీరలు అందజేశారు.


కేక్ కోస్తున్న విల్సన్, యాకోబు

పెడన

ధనుర్మాస పూజలు

గూడూరు, న్యూస్‌టుడే: కంచాకోడూరు శ్రీదేవిభూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తులను పుష్పాలతో అలంకరించి అర్చకులు పార్థసారథాచార్లు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజాక్రతువులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈవో రామచంద్రరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



చెత్త నిర్వహణలో చిత్తశుద్ధి ఏదీ..?

కేంద్రాల ఏర్పాటులో తీవ్ర జాప్యం ★ నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

న్యూస్‌టుడే - గూడూరు

ప్రతి పల్లెను చెత్త రహితంగా చేసి పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, ఆ చెత్తనుంచే పంచాయతీలకు ఆదాయం సృష్టించే పథకానికి ఆదిలోనే అవాంతరాలు ఎదురవుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. పంచాయతీల్లో చెత్త నిర్వహణ కేంద్రాల ఏర్పాటులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. పెడన నియోజకవర్గంలో అక్కడక్కడా ఒకటి, రెండు గ్రామాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ, చాలా గ్రామాల్లో అసలు ఆ ఊసే ఎత్తడం లేదు.



తయారీలో ఉన్న వర్మీకంపోస్టు ఎరువు



కృత్తివెన్ను మండలంలోని పలుగ్రామాల్లో ఇదీ పరిస్థితి...

నియోజకవర్గ వ్యాప్తంగా పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలను పరిశీలిస్తే... ఆయా గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తమేటలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో చెత్తను తొలగిస్తున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆత్మగౌరవదీక్ష కార్యక్రమాల్లో భాగంగా చెత్త తొలగింపు పనులు చేపడుతున్నారు. కానీ కొన్ని రోజులకే పరిస్థితి యథాస్థితికి వస్తోంది. తొలగించే చెత్తనుంచే ఆదాయం సృష్టించాలన్న లక్ష్యంతో మంజూరు చేసిన చెత్త నిర్వహణ కేంద్రాల గురించి మాత్రం పట్టించుకోవడం లేదు.

మండలం	మంజూరైన కేంద్రాలు
పెడన	24
బంటుమిల్లి	18
గూడూరు	11
కృత్తివెన్ను	10

గ్రామాల్లో సమీకరించిన చెత్తను ఎప్పటికప్పుడు నిర్వహణ కేంద్రానికి తరలించాలి. అక్కడ ఈ చెత్తనుంచి ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేరు చేస్తారు. మిగిలిన చెత్తను పశువుల పెంటతో కలిపి వర్మీకంపోస్టు ఎరువును తయారు చేస్తారు. దీనిని విక్రయించడం ద్వారా ఆ పంచాయతీ ఆదాయం పొందవచ్చు. అలాగే వేరు చేసిన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను కూడా చిన్నచిన్న ముక్కలుగా చేసి విక్రయిస్తారు. కానీ ఈ కేంద్రాల ఏర్పాటుకు ఆయా గ్రామాల సర్పంచులు చొరవ చూపకపోవడంతో బృహత్తర కార్యక్రమం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారవుతోంది.

అంతటా అదే పరిస్థితి...

చెత్త నిర్వహణ కేంద్రాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినప్పటికీ నియోజకవర్గ వ్యాప్తంగా గూడూరు, బంటుమిల్లి మినహా మిగిలిన గ్రామాల్లో ఎక్కడా ఇంతవరకు కేంద్రాలు నిర్మాణం కాలేదు. గ్రామాల్లో మేట వేసుకుపోతున్న చెత్తాచెదారం కారణంగా అపరిశుభ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గూడూరు మండలంలో గూడూరుతోపాటు ఆకులమన్నాడు, ఆకుమర్రు, చిట్టిగూడూరు, ఐదుగుళ్లపల్లి, కప్పలదొడ్డి, మద్దిపట్ల, మల్లవోలు, రామన్నపేట, రామరాజుపాలెం, రాయవరం, బంటుమిల్లి మండలంలో బంటుమిల్లి, ఆముదాలపల్లి, అర్తమూరు, చినతుమ్మిడి, చోరంపూడి, కంచడం, కొర్లపాడు, మల్లంపూడి, మణేశ్వరం, నాగన్నచెరువు, పెదతుమ్మిడి, పెందూరు, రామవరపుమోడి, సాతులూరు గ్రామాలకు కేంద్రాలు మంజూరయ్యాయి. అలాగే కృత్తివెన్ను మండలంలో చెరుకుమిల్లి, చినగొల్లపాలెం, ఎండపల్లి, గరిశపూడి, ఇంతేరు, కృత్తివెన్ను, మునిపెడ, నిడమర్రు, పడతడిక, పెడన మండలంలోని అన్ని పంచాయతీలకు చెత్త నిర్వహణ కేంద్రాలు మంజూరయ్యాయి. వీటిలో ఆయా పంచాయతీల జనాభాను బట్టి ఒక్కో కేంద్రానికి రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నారు. అయినప్పటికీ నియోజకవర్గంలో కేవలం రెండు కేంద్రాలు మాత్రమే పూర్తయ్యాయి. పెడనలో కాకర్లమూడి, మడక, పుల్లపాడు, ఎస్వీపల్లిలో పనులు జరుగుతుండగా, గూడూరు మండలంలోని ఐదుగుళ్లపల్లిలో ఇటీవల పనులు ప్రారంభించారు. కేంద్రాల ఏర్పాటులో స్థల సేకరణ సమస్య కూడా అడ్డంకిగా మారింది. కేంద్రాలు మంజూరైన గ్రామాల్లో చాలాచోట్ల ఇంతవరకు స్థలసేకరణ ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తే పనులు వేగవంతం అవుతాయి. ఆ దిశగా చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

వేగవంతం చేసే దిశగా చర్యలు



గూడూరు మండలంలో చెత్త నిర్వహణ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసే దిశగా చర్యలు చేపట్టాం. ఇప్పటికే మండల కేంద్రం గూడూరులో చెత్త నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేశాం. ఐదుగుళ్లపల్లిలో పనులు ప్రారంభించాం. ఇంకా 9 గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనిపై సర్పంచులకు సూచనలు చేశాం. వారి సహకారంతో మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలో పనులు ప్రారంభిస్తాం.

- గౌసియాబేగం, ఈవోపీఆర్డీ, గూడూరు

'రోజువారీ కార్యక్రమాలు పక్కాగా నిర్వహించండి'



మాట్లాడుతున్న రమేష్‌నాయుడు

కంకటావ (గూడూరు), న్యూస్‌టుడే: జన్మభూమి సభలు జరిగే అన్ని రోజులు కంకటావలో రోజువారీ కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు తెలిపారు. గ్రామంలో కార్యక్రమాల నిర్వహణపై సోమవారం వివిధ శాఖల సిబ్బందితో ఆయన సమీక్షించారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు దత్తత గ్రామమైన కంకటావను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఆయన కృషి చేస్తున్నందున అందరూ చిత్తశుద్ధితో సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులతోపాటు చేపట్టనున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చెప్పాలన్నారు. గ్రామ ప్రత్యేకాధికారి జెన్నీ, పీఏసీఎస్ అధ్యక్షుడు తోట పోతురాజు, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయని సరళాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు పోసినవారిపాలెంలో జన్మభూమి

గూడూరు, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.పద్మ తెలిపారు. 2న పోసినవారిపాలెంలో జన్మభూమి సభలు ప్రారంభమవుతాయని, అదేరోజు కప్పలదొడ్డి, ఆకులమన్నాడులో కూడా సభలు నిర్వహిస్తామన్నారు. 3న మల్లవోలు, ఆకుమర్రు, రామరాజుపాలెం, 4న కంకటావ, రామానుజవత్తర్లపల్లి, లేళ్లగరువు, 5న రామన్నపేట, ఐదుగుళ్లపల్లి, పోలవరం, 6న గురిజేపల్లి, ముక్కొల్లు, జక్కంచర్ల, 8న రాయవరం, కంచాకోడూరు, మద్దిపట్ల, 9న తరకటూరు, పినగూడూరులంక, కల్పటం, 10న గండ్రం, కోకనారాయణపాలెం, చిట్టిగూడూరు, 11న గూడూరు, నారికేడలపాలెం, తుమ్మలపాలెం గ్రామాల్లో సభలు జరుగుతాయన్నారు. కొత్తగా మంజూరైన రేషను కార్డులు, పింఛన్లు, ఉపకారవేతనాల పంపిణీతో పాటు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. సభల్లో భాగంగా వివిధ శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల ఆవరణల్లో నిర్వహించే సభలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పెడన మండలంలో..

పెడన గ్రామీణం: మండలంలోని మూడు గ్రామాల్లో మంగళవారం నుంచి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కేవీ రామకృష్ణ తెలిపారు. ఎంపీడీవో బృందం అచ్చయ్యవారిపాలెం, కాకర్లమూడిలో, తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ బృందం జింజేరులో గ్రామసభలు నిర్వహించనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నేడు మూడు గ్రామాల్లో...

మల్లేశ్వరం (బంటుమిల్లి): మండలంలోని మూడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటలకు మల్లేశ్వరంలో గ్రామసభకు ఎంపీడీవో కళావతి బృందం హాజరుకానుంది. రావిగుంట, మల్లపరాజుగూడెం గ్రామాల్లో సభలకు తహసీల్దార్ శేఖర్ బృందం హాజరవుతుంది. ఆయాగ్రామాల్లో సభల నిర్వహణకు సంబంధిత గ్రామ కార్యదర్శులు ఏర్పాట్లు చేశారు.

వృద్ధాశ్రమానికి మిత్రమండలి వితరణ

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం పురస్కరించుకొని పెడన ఉదయపు నడక మిత్రమండలి ప్రతినిధులు గూడూరు వృద్ధాశ్రమంలో సోమవారం సేవలందించారు. ఆశ్రమంలో వృద్ధులకు ఒక్కపూట భోజనానికి అయ్యే ఖర్చును వితరణగా అందజేశారు. వారితో కలిసి కొంతసేపు గడిపారు. వృద్ధాశ్రమాలు లేని సమాజం దిశగా వ్యక్తుల్లో మార్పు రావాలని మిత్రమండలి అధ్యక్షుడు ఎం.రాధాకృష్ణమూర్తి ఆకాంక్షించారు. ప్రతినిధులు కారుపర్తి శ్రీనివాసరావు, బొడ్డు కోటిబాబులు, బొడ్డు ఆనందరావు, శివరావు, నందం హరినాథ్, కె.రాజారావు, బళ్ల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

మజ్దూర్ మోర్చా ప్రధాన కార్యదర్శి శేషసాయి

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: భారతీయ జనతాపార్టీ మజ్దూర్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వడ్లమూడి శేషసాయి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కూనపరెడ్డి శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ పంతం గజేంద్రరావు తదితరులు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని పట్టణంలో బలోపేతం చేసే లక్ష్యంతో పని చేస్తానన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయపరచుకుని బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టపరచేందుకు శ్రమిస్తామన్నారు. శేషసాయికి పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

ఒలింపియాడ్‌లో రాష్ట్రస్థాయి బహుమతులు



రాష్ట్రస్థాయి బహుమతులు పొందిన విద్యార్థులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఇంగ్లిషు లాంగ్వేజ్ ఉపాధ్యాయుల అసోసియేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పోటీల్లో స్థానిక కొమ్మారెడ్డి పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బహుమతులు సాధించారని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నవంబరు 20న రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహించారని, ఇంగ్లిషులో లీనావర్షిత, వి.శ్రీవల్లి, వి.సుదీప్తిశ్రీ, డి.ఎన్.కిరణ్‌బాబు, జీకేలో కె.తేజస్వి, ఎం.చంద్రకిరణ్ బహుమతులు సాధించారని పేర్కొన్నారు. ఈ విద్యార్థులను వీరిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

మరుగుదొడ్ల వినియోగదార్లకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్యదర్శి శ్రీనివాసరావు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానికంగా మరుగుదొడ్లను వినియోగిస్తున్న వారికి సోమవారం బహుమతులు అందజేశారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా కొందరు మహిళలకు అంగన్‌వాడీ కార్యకర్తలు బొట్టుపెట్టి ఆత్మగౌరవ శిబిరానికి ఆహ్వానించారు. వీరిలో కొందరిని లాటరీ విధానంలో ఎంపిక చేసి కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు.

ప్రకృతి వ్యవసాయ శిక్షణకు తరలిన రైతులు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ శిక్షణ శిబిరానికి బందరు డివిజన్ నుంచి పలువురు రైతులు తరలివెళ్లారు. బందరు, గూడూరు, పెడన మండలాల రైతులు శిక్షణకు హాజరయ్యారు. సుభాష్ పాలేకర్ రూపొందించిన పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు, కొత్తగా ఈ పద్ధతిలో సాగు ప్రారంభిద్దామనుకునే రైతులు వ్యవసాయ శాఖ చొరవతో శిబిరంలో పాల్గొంటున్నారు. గత నెల 31న వెళ్లిన వీరు 8వ తేదీ వరకు నిర్వహించే శిక్షణలో నిమగ్నమవుతారు. వీరితోపాటు వ్యవసాయ శాఖ సీఆర్పీ సతీష్, ఇతర అధికారులు శిబిరంలో పాల్గొంటున్నారు.

సినిమాలు

తిరువూరు: న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీవెంకట్రామ- ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీవెంకటేశ్వర- హలో **శ్రీశ్రీకృష్ణ-** ఒక్కక్షణం

విస్సన్నపేట:
వెంకటేశ్వర : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీనివాస : 2కంట్రీస్

తిరువూరు

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్‌తేదీ	డెలివరీ తేదీ	వెయిటింగ్
రఘు ఇండేన్ (తిరువూరు) గ్యాస్ ఏజెన్సీ, 08673 252208	01	02	625
వాసవీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (విస్సన్నపేట) ఫోన్ నెం.: 08673 272977	01	10	9

కాంక్షించే కనులకు ఊరట లభించేనా?

న్యూస్‌టుడే, తిరువూరు

ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచని సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శాశ్వత పరిష్కారం దిశగా అంచనాలు రూపొందించి చేసిన ప్రతిపాదనలు బుట్టదాఖలవుతున్నాయి. అదిగో ఇదిగో అంటూ నేతలు ప్రకటనలతో ఊరిస్తున్నారు. దశాబ్దాల నాటి చిరకాల స్వప్నాలు సాకారానికి నోచుకోవటం లేదు. కనీసం కొత్త సంవత్సరంలో అయినా ప్రజాప్రతినిధులు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

సమస్య: తిరువూరు పట్టణవాసుల దాహార్తి
శాశ్వత పరిష్కారం: ఫెర్రీ నుంచి కృష్ణాజలాలు సరఫరా చేసే పైలెట్ ప్రాజెక్టు
ప్రతిపాదన: రూ. 97 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: సాంకేతిక మంజూరు

తిరువూరులో 50 వేల మంది జనాభా నివసిస్తుండగా పురపాలిక ఆధ్వర్యంలో రెండు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. శివారు కాలనీల్లో దాహం కేకలు మిన్నంటుతున్నాయి. వేసవి వచ్చిందంటే చాలు తాగునీటి కోసం పట్టణవాసులు అలమటించాల్సిన దుస్థితి. తాత్కాలిక పరిష్కారం దిశగా చర్యలు చేపడుతూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. నాలుగు రక్షితనీటి పథకాలున్నా ప్రజల తాగునీటి అవసరాలు తీర్చటం లేదు. సమస్య పరిష్కారాన్ని దృష్టిలో పెట్టుకుని తిరువూరుకు ఇబ్రహీంపట్నం సమీపంలోని ఫెర్రీ నుంచి కృష్ణా జలాలను తరలించే పైలెట్ ప్రాజెక్టుకు అంచనాల నివేదిక తయారు చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. సమగ్ర పథక నివేదిక (డీపీఆర్)లు రెండు సార్లు పంపించారు. నాన్ అమృత్ పథకంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి సాంకేతిక మంజూరు లభించింది. నిధులు రాబట్టే విషయంలో మాత్రం ప్రజాప్రతినిధులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. 2018 నాటికి తిరువూరుకు కృష్ణా జలాలు రప్పిస్తామని నేతలు చేసిన వాగ్దానం ఆచరణకు నోచుకోవాలని ప్రజల ఆశ.



సమస్య: తిరువూరు పట్టణంలో పడకేసిన పారిశుద్ధ్యం
శాశ్వత పరిష్కారం: మురుగునీటి శుద్ధి కేంద్రాలు, సమగ్ర పారిశుద్ధ్య అభివృద్ధి పథకం
ప్రతిపాదనలు: రెండింటికి కలిపి రూ. 6.50 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: కాగితాలకే పరిమితం

తిరువూరు పట్టణంలో మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజల ఇబ్బందులు చెప్పలేనివి. భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ లేక మురుగు రహదారులపై ప్రవహిస్తోంది. ప్రతిఏటా పురపాలిక బడ్జెట్‌లో నిధులు కేటాయించి పారిశుద్ధ్యానికే సగటున రూ. 5 నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేస్తున్నా మెరుగుపడటం లేదు. వర్షాకాలంలో దుర్వాసన వెదజల్లే రహదారుల్లో రాకపోకలు సాగించాల్సి వస్తోంది. సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రెండు మురుగునీటి శుద్ధి కేంద్రాలకు రూ. 3 కోట్లతో, సమగ్ర పారిశుద్ధ్య అభివృద్ధి పథకానికి రూ. 3.50 కోట్లతో అధికారులు అంచనాలు రూపొందించి, ప్రతిపాదనలు పంపించారు. ప్రజాప్రతినిధులు మాత్రం నిధుల మంజూరుకు కృషి చేయడంలేదు. ఈ రెండు కార్యరూపం దాల్చితే పట్టణంలో స్వచ్ఛత సాధించటానికి దోహదం చేయనుంది.

సమస్య: ప్రభుత్వ బాలికల కళాశాల
శాశ్వత పరిష్కారం: కళాశాల ఏర్పాటు చేసి వసతిగృహాన్ని అనుసంధానం చేయటం
ప్రతిపాదన: బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు
ప్రస్తుత పరిస్థితి: మంజూరై బుట్టదాఖలైంది

తిరువూరు నియోజకవర్గం పరిధిలో ప్రతిఏటా మూడు వేల మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరిలో సగం మంది బాలికలు ఉన్నారు. నాలుగు మండలాల పరిధిలో ఎక్కడా బాలికలకు సంబంధించి ఇంటర్ కళాశాలలు లేకపోవటంతో విజయవాడ బాట పడుతున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులు చదువుకు దూరం కావాల్సిన దుస్థితి నెలకొంది. తిరువూరులో బాలికల కళాశాల ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మూడు దశాబ్దాలుగా ఊరిస్తూనే ఉంది. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకువచ్చారు. ఇంటర్ బోర్డు అధికారులు స్థానిక బాలికోన్నత పాఠశాలలోని సువిశాల భవనాన్ని పరిశీలించారు. నాలుగేళ్ల క్రితమే ఇంటర్ ప్రారంభించాలని ఆ సంవత్సరం పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థినులకు టీసీలు ఇవ్వలేదు. అనంతరం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు దీని ఊసే ఎత్తటం లేదు. ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయటం వల్ల అనుసంధానంగా వసతి గృహంగా ఉండటంతో గ్రామీణ ప్రాంత బాలికల ఉన్నత విద్యకు దోహదం చేయనుంది.

సమస్య: నివేశన స్థలాల కేటాయింపు
సేకరించిన భూమి: 31 ఎకరాలు
లబ్ధిదారులు: సుమారు రెండు వేల మంది
ప్రస్తుత పరిస్థితి: ముళ్లపొదలతో ఇళ్ల స్థలాలు

నియోజకవర్గం పరిధిలోని తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల పరిధిలోని 71 గ్రామాల్లోని అర్హులకు ఇళ్ల స్థలాల పంపిణీకి గత ప్రభుత్వాల హయాంలో స్థలాలను సేకరించారు. సుమారు 31 ఎకరాలను సేకరించిన అధికారులు పలు గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేశారు. స్థలాల్లో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయించటాన్ని విస్మరించారు. నివేశన స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ప్రజల విజ్ఞప్తులు మాత్రం బుట్టదాఖలవుతున్నాయి. ఫలితంగా అద్దె గృహాలు, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రజాప్రతినిధులు దృష్టిసారించాల్సి ఉంది.



సమస్య: నిలుస్తున్న రాకపోకలు
శాశ్వత పరిష్కారం: వంతెనల నిర్మాణం
ప్రతిపాదనలు: మూడు వంతెనలకు గతంలో రూ. 8 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: తిరిగి ప్రతిపాదనలు పంపించటం



వర్షాకాలంలో కట్లేరు, పడమటి వాగు ఉద్ధృతంగా ప్రవహించటం వల్ల ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోతున్నాయి. చప్టా, వంతెనలు లేకపోవటంతో దశాబ్దాల తరబడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు, మూడు మండలాల పరిధిలోని ప్రజలు రాకపోకలు సాగించటానికి అనువుగా ఉన్న ఈ మార్గాల్లో వంతెనలు నిర్మాణాలకు అవసరమైన నిధుల మంజూరు నిమిత్తం ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు పంపిస్తున్నా కార్యరూపం దాల్చటం లేదు. ఫలితంగా వాగులకు ఇరువైపులా ఉన్న రైతులు వాగులు ప్రవహించే సమయంలో వ్యవసాయ భూముల్లో అడుగుపెట్టలేని పరిస్థితి. రోలుపడి వద్ద కట్లేరు వాగుపై, ముష్టికుంట్ల వద్ద పడమటి వాగుపై, గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్లేరు వాగుపై మూడు వంతెనలు నిర్మించాల్సి ఉంది.

సమస్య: అధ్వాన రహదారులు
శాశ్వత పరిష్కారం: తారు రోడ్లుగా అభివృద్ధి చేయటం
ప్రతిపాదనలు: రూ. 40 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: ప్రభుత్వం వద్ద నివేదిక

నియోజకవర్గం పరిధిలోని తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాల పరిధిలో 12 పంచాయతీ రహదారులను ఆర్అండ్‌బీకి బదలాయించారు. పంచాయతీ రాజ్ పరిధిలోని సమయంలో ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచని రోడ్లను ఆర్అండ్‌బీకి బదలాయించిన తరువాత మోక్షం లభిస్తుందని భావించారు. ప్రతిపాదనలు పంపిస్తున్నా నిధులు మాత్రం మంజూరు కావటం లేదు. ఫలితంగా రాళ్లు లేచిపోయి గోతులు పడి అధ్వానంగా ఉన్న రహదారులు వాహన చోదకుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. నిత్యం ఈ మార్గాల్లో ఎక్కడో ఒకచోట ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. చివరకు ఈ రహదారుల్లో ప్రయాణించటాన్ని సైతం విరమించుకోవల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో గత ఏడాది మరోసారి అధికారులు తయారు చేసిన అంచనాల నివేదికను ప్రజాప్రతినిధులు స్వయంగా మంత్రికి అందజేసినా కరుణ కొరవడింది.

సమస్య: సాగునీరు
శాశ్వత పరిష్కారం: కట్లేరు, పడమటి వాగుపై ఆనకట్టల నిర్మాణం
ప్రతిపాదనలు: ఐదింటి నిర్మాణానికి రూ. 20 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: పరిపాలనా ఆమోదం



నియోజకవర్గంలో వరదాయినులుగా పిలిచే కట్లేరు, పడమటి వాగు భారీ వర్షాలు, తుపాన్ల సమయంలో ఉద్ధృతంగా ప్రవహించటం వల్ల ఆయకట్టులోని వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయి. దీంతో పాటు వేలాది క్యూసెక్కుల వరద నీరు సముద్రం పాలవుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో తిరిగి రైతులు సాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోంది. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో నీటి ఉద్ధృతిని కట్టడి చేస్తూ, సాగునీటి అవసరాలను తీర్చేందుకు నిర్మించిన చెక్‌డ్యాంలు అనతి కాలానికే ధ్వంసమయ్యాయి. వాగులపై ఆనకట్టలు నిర్మించి, నీటి వృథాను అరికడుతూ రైతుల సాగునీటి కష్టాలకు మోక్షం కల్పించాలని దశాబ్దకాలంగా చేస్తున్న వినతులు బుట్టదాఖలయ్యాయి. శాశ్వత పరిష్కారం దిశగా కట్లేరు, పడమటి వాగుపై ఐదు ఆనకట్టలు నిర్మించటానికి అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. సానుకూలంగా స్పందించిన సీఎం పరిపాలనా ఆమోదం మంజూరు చేశారు. రెండేళ్లు గడిచినా నిధులు మంజూరు కాలేదు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

తిరువూరు: స్థానిక అగ్నిమాపక కేంద్రం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన ఎం.సూర్యనారాయణ, వెంట్రామయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. వీరు బైక్‌పై వెళ్తుండగా మలుపులో అదుపుతప్పి పడిపోయారు. వీరిని 108లో ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం సూర్యనారాయణను విజయవాడ తరలించారు.

నిధుల మంజూరుకు వినతి

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు పట్టణంలో ఇప్పటి వరకు అభివృద్ధి చేయగా మిగిలిన పనులను పూర్తి చేయటానికి అవసరమైన నిధుల మంజూరుకు సహకరించాలని ఎంపీ కేశినేని నాని, మంత్రి దేవినేని ఉమాకు పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా విజయవాడలో ఎంపీని, మైలవరంలో మంత్రి ఉమాను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు కప్పి సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. ప్రధానంగా రహదారులు, డ్రెయిన్, తాగునీటి వంటి సమస్యల పరిష్కారానికి నిధులు అవసరమని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కలిసిన వారిలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు, కౌన్సిలర్ యండ్రాతి మాధవి, తెదేపా పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని ఉమమాహేశ్, నాయకులు యండ్రాతి మాధవి, హనుమంతు శ్రీను, పానుగంటి ఉషారాణి, రాజవరపు శ్రీనివాసరావులు ఉన్నారు.



ఎంపీ కేశినేని నానికి శుభాకాంక్షలు చెబుతున్న ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి దంపతులు

ఏఎంసీ ఛైర్మన్ పదవి కేటాయించాలని వినతి

తిరువూరు: తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గడువు ముగిసిన నేపథ్యంలో ఛైర్మన్ పదవిని తనకు కేటాయించాలని గంపలగూడెంకు చెందిన ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు పామర్తి కొండలరావు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తన వివరాలతో పాటు తెదేపా మండల సమావేశంలో చేసిన తీర్మానాన్ని అందజేశారు.

తిరువూరు

వృద్ధులు, వికలాంగులకు అన్నదానం

తిరువూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా పట్టణానికి చెందిన మీసాల నాగేశ్వరరావు స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో వృద్ధులు, వికలాంగులకు సోమవారం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ప్రారంభించారు. వైకాపా, ప్రజాసంఘాల నాయకులు టి.ఆంజనేయులు, ఎన్.రామకృష్ణ, సత్యనారాయణ, సీతారామయ్య, మోహనరెడ్డి, రవిచంద్ర, ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.



నూతన వత్సర వేళ.. ఆనంద హేల

నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు


తిరువూరులో ఎమ్మెల్యే రక్షణనిధికి కేకు తినిపిస్తున్న చిన్నారి

తిరువూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకొన్నారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువత ఆధ్వర్యంలో వాడవాడలా జరిగిన సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం రాత్రి 9 గంటల నుంచి తెల్లవారుజాము ఒంటి గంట వరకు నూతన సంవత్సర వేడుకల్లో మునిగిపోయారు. యువత ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ కన్పించిన వారికి శుభాకాంక్షలు చెబుతూ సందడి చేశారు.

తిరువూరు పట్టణంలో బస్టాండ్, బోసుబొమ్మ, మదిరరోడ్డు కూడళ్ల వద్ద సరిగ్గా 12 గంటలు పూర్తి కాగానే కేకులు కోసి పరస్పరం తినిపించుకుంటూ ఆనందోత్సాహాలను పంచుకున్నారు. ఇంటి లోగిళ్లు, విద్యాసంస్థలు, శిక్షణ కేంద్రాల ఎదుట 2018 ఆకట్టుకునేలా రంగవల్లులతో తీర్చిదిద్దారు. యువత వాట్సప్, ఫేస్‌బుక్‌లలో స్నేహితులకు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.

తిరువూరు: పట్టణ పరిధిలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్యాలయాల్లో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం సందడి వాతావరణం నెలకొంది. వైకాపా నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కోసి తినిపించారు. నియోజకవర్గానికి చెందిన నేతలు, ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఎమ్మెల్యే రక్షణనిధిని శాలువాలు కప్పి సన్మానించి, గజమాలతో సత్కరించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు సుధారాణిలు శాంతినగర్‌లోని తమ నివాస గృహంలో వేడుకలు జరుపుకొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేకులు కోసి మిఠాయిలు పంచారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు కేకులు కోసి వేడుకలు నిర్వహించారు. పీఆర్టీయూ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు పాల్గొన్నారు.

తిరువూరు: నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా పట్టణ, మండల పరిధిలోని చర్చిల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు పెద్దసంఖ్యలో క్రైస్తవులు తరలివచ్చారు. అర్ధరాత్రి 12 గంటలు కాగానే పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ప్రార్థనలు ముగిసిన అనంతరం విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. స్థానిక ఆర్సీఎం, సీఎస్ఐ, రూపాంతర, జాషువా, మండలంలోని మునుకుళ్ల, ముష్టికుంట్ల, వావిలాల, జి.కొత్తూరు, లక్ష్మీపురం, మల్లేల చర్చిల్లో ప్రార్థనలు చేశారు.


పంచాయతీ కార్యాలయంలో కేకు కోస్తున్న సర్పంచి నాగపద్మ, ఎంపీపీ మునియ్య

ఎ.కొండూరు: మండలంలోని సోమవారం కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక మండల పరిషత్, పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాల్లో వేడుకల్లో భాగంగా కేకులు కోసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ వాసం మునియ్య, సర్పంచి బలుమూరి నాగపద్మ, ఎంపీటీసీ సభ్యులు వంటా శ్రీలక్ష్మి, వీర్ల వెంకమ్మ, ఉప సర్పంచి డేవిడ్ పాల్గొనగా తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్, ఆర్ఐ అప్పారావు, సీనియర్ అసిస్టెంటు నరసింహారావు, జూనియర్ అసిస్టెంటు స్రవంతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాంచారరావు, ఈవోపీఆర్డీ యూన్సీరాణి, పీఆర్ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో..

రేపూడి,రామచంద్రాపురం(ఎ.కొండూరు): మండలంలోని రేపూడి, రామచంద్రాపురంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రేపూడిలో తెదేపా మండల అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి కేకు కోసి మిఠాయిలు పంచారు. రామచంద్రాపురంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు షేక్ శ్రీనివాసరావు, ఎం.చంటి పాల్గొన్నారు.

ఎ.కొండూరు: ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ వాసం మునియ్య, ఎంపీడీవో నాంచారరావు, తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు పాలం ఆంజనేయుల్ని మర్యాద పూర్వకంగా పీఆర్టీయూ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కె.రాజ్‌కుమార్, డీజేఎండీ ప్రసాదరావు, బి.సురేష్, డి.కనకరాజు, డి.రవికృష్ణకుమార్, బి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


తిరువూరులో స్వామిదాసు దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్న ఉపాధ్యాయులు


ఎంపీడీవో నాంచారరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పీఆర్టీయూ నాయకులు


గంపలగూడెం రెవెన్యూ కార్యాలయంలో కేక్ కోస్తున్న తహసీల్దారు షాకీరున్నీసాబేగం

గంపలగూడెం: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు డి.వెంకటకృష్ణారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సీహెచ్.రాజేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు ఆర్.వీరారెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు షాకీరున్నీసా బేగం, మండల వనరుల కేంద్రంలో ఎంఈవో సోమశేఖర్‌నాయక్ కేకులు కోశారు. పీఆర్‌టీయూ, ఎస్టీయూ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ముద్రించిన క్యాలెండర్లు, డైరీలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివరామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

గంపలగూడెం: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలోని ఆలయాల్లో భక్తులు దేవతామూర్తులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. మేడూరు వీరాంజనేయస్వామి ఆలయం వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కిటకిటలాడారు. నెమలి వేణుగోపాలస్వామి, ఊటుకూరు, పెనుగొలను, ఆర్లపాడు, గోసవీడు, పెదకొమిర, వినగడప, అనుముల్లంక తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

గంపలగూడెం: గ్రామీణ మహిళలు అందమైన రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి వరకు ఇళ్ల వాకిళ్లలో 2018కు స్వాగతం పలుకుతూ, ప్రజలకు శుభాకాంక్షలు అందించేలా ఆకర్షణీయమైన ముగ్గులు తీర్చిదిద్దారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహాల ముంగిట వర్ణశోభితంగా మెరిసిన ముగ్గులను ప్రజలు ఆసక్తిగా తిలకించారు.


గంపలగూడెంలో హ్యాపీ న్యూయర్ చెబుతూ వేసిన రంగవల్లి


తోటమూల విశిష్ట కళాశాలలో కేక్ కోస్తున్న బాలికలు

పెదకొమిర, గుళ్లపూడి(గంపలగూడెం): మండలంలోని పలు ప్రయివేటు విద్యాలయాల్లో బాలబాలికలు సోమవారం కొత్త సంవత్సర వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. గుళ్లపూడి వివేకానందా విద్యాలయంలో ప్రిన్సిపల్ బి.సీతారామిరెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు కేకులు కోసి మిఠాయిలు పంచారు. పెదకొమిర శివారు తోటమూలలోని విశిష్ట జూనియర్ కళాశాల, సరస్వతి విద్యాలయంలో విద్యార్థులు కేకులు కోశారు. కరస్పాండెంట్ వై.శ్రీనివాసరావు, డైరెక్టర్ సుందరయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నేడు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు 1, 2వ వార్డులు, మండలంలోని ఎర్రమాడు, పెద్దవరంలో మంగళవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరుగుతాయి.

✦ తిరువూరు శ్రీవేంకటాచలస్వామి ఆలయంలో ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పుష్పార్చన, సాయంత్రం 5 గంటలకు సహస్ర దీపాలంకరణ, ఊంజల సేవ నిర్వహిస్తారు.

గంపలగూడెం: ✦ గంపలగూడెం సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీకృష్ణుని నిద్రలేపే పూజలు నిర్వహిస్తారు.

✦ ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మంగళవారం గ్రామాల్లో చెత్తకుప్పలు తొలగించే కార్యక్రమాలు చేపడతారు.

✦ మండల వనరుల కేంద్రంలో మంగళవారం పిల్లలకు ఫిజియోథెరపీ చికిత్స నిర్వహిస్తారు.

నేటి నుంచి జన్మభూమి గ్రామసభలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించనున్నామని ఎంపీడీవో జి.రాణి తెలిపారు. తొలిరోజు తాతకుంట్ల సభ జరుగుతుందని చెప్పారు. ఈనెల 7న ఆదివారం సందర్భంగా అన్నిశాఖల అధికారుల సెలవు రద్దయిందని, ఆరోజు మారేమండలో గ్రామసభ ఉంటుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సభలకు హాజరై, పథకాల అమలు తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని మంగళవారం నుంచి జన్మభూమి గ్రామసభలు ప్రారంభమవుతున్నట్లు ఎంపీడీవో కె.ప్రభాకరరావు తెలిపారు. 2న కనుమూరు, అనుముల్లంక, 3న వినగడప, కొత్తపల్లి, లింగాల, 4న ఉమ్మడిదేవరపల్లి, నెమలి, 5న కొణిజెర్ల, ఊటుకూరు, 6న దుందిరాలపాడు, తునికిపాడు, రాజవరం, 7న పెనుగొలను, గాదెవారిగూడెం, 8న గోసవీడు, అమ్మిరెడ్డిగూడెం, పెదకొమిర, 9న సత్యాలపాడు, చింతలనర్వ, మేడూరు, 10న సొబ్బాల, గుళ్లపూడి, ఆర్లపాడు, 11న గంపలగూడెంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తారని చెప్పారు.

'బీసీ కార్పొరేషన్ల రుణాలు మంజూరు చేయాలి'

తిరువూరు, న్యూస్‌టుడే: విశ్వబ్రాహ్మణులకు బీసీ కార్పొరేషన్ల రుణాలను మంజూరు చేయాలని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామడుగు రామకోటాచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తిరువూరు మండల కార్యవర్గం పదవీకాలం మూడు నెలల క్రితం ముగిసిన నేపథ్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక నిమిత్తం స్థానిక గీతప్ప ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని, గ్రూపులుగా ఏర్పడి బీసీ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేయాలని సూచించారు. ఈనెలాఖరు నాటికి మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చామర్తి రాంబాబు, సుతారి దుర్గాప్రసాద్, రామడుగు వెంకటేశ్వరరావు, ఏలేశ్వరపు కుమార్‌రాజా, అక్కినపల్లి పుల్లాచారి, చెన్నోజు శ్రీనివాసాచారి, వెంకటాచారి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో

లక్ష్మీపురం(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడికి తీవ్రగాయాలయ్యాయి. బోనకల్లు మండలం రావినూతనలకు చెందిన బి.వరదరావు వివాహ వేడుక ఆహ్వాన పత్రికలు బంధువులకు ఇచ్చి వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వరదరావును చికిత్స నిమిత్తం తిరువూరులోని ఒక ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.